


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 19-02-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 140 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## సులభతర వాణిజ్యమే ధ్యేయం..

### తక్కువ ఖర్చుతో వ్యాపారమే లక్ష్యం

- ఇచ్చిన మాటకు కట్టుబడతాం..చెప్పినవన్నీ చేసి చూపిస్తాం
- పారదర్శకతతో కూడిన పారిశ్రామికాభివృద్ధే ప్రభుత్వం ధ్యేయం
- గత ప్రభుత్వంవలె అనవసర ఆడంబరాలకు పోయి చెడ్డపేరు తెచ్చుకోవద్దనేదే సీఎం తపన
- ఎన్ని ఆరోపణలొచ్చినా, అసత్య ప్రచారాలు చేసినా చిత్తశుద్ధితో ముందుకెళుతున్నాం
- ప్రచారాలేవో, ప్రగల్భాలేవో, వాస్తవాలేవో మా అంకితభావంతో నిరూపిస్తాం
- డేటా సెంటర్ పై అదానీకి రీ లొకేట్ కు యత్నిస్తున్నాం
- ఎంఎస్ఎమ్ఈలను బలోపేతం చేస్తాం..ఏపీని రోల్ మోడల్ గా నిలబెడతాం
- డేటా సెంటర్ పై రూ.70వేల కోట్లు పెట్టుబడులన్నది అదానీ మాస్టర్ ప్లాన్ కాదు.. గత ప్రభుత్వ ప్రచార ప్లాన్

పరిశ్రమలు,వాణిజ్య, ఐ.టీ, జౌళి, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి



విశాఖపట్నం : సులభరత వాణిజ్యమే ధ్యేయమని పరిశ్రమలు, వాణిజ్య, ఐ.టీ, జౌళి, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి వెల్లడించారు. అయితే వ్యాపారం కూడా తక్కువ ఖర్చుతో ..ఎక్కువ లాభం వచ్చేలా చేయడమే తమ లక్ష్యమని మంత్రి మేకపాటి స్పష్టం చేశారు. విశాఖపట్నం జిల్లాలో మంగళవారం నోవాటెల్ హోటల్ లో నిర్వహించిన యూఎన్ఐడీవో (ఐక్యరాజ్యసమితి పారిశ్రామిక అభివృద్ధి సంస్థ) డీపీఐఐటీ (పారిశ్రామిక, ప్రోత్సాహక అంతర్గత వర్తక విభాగం) పరస్పర అవగాహన సదస్సులో పరిశ్రమలు, వాణిజ్య, . టీ, జౌళి, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక పారిశ్రామిక రంగం వైపు మళ్లకుండా ప్రపంచంలో ఏ దేశమూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించలేదని మంత్రి తెలిపారు. మహిళలు,

తరువాయి 2లో..

## ప్రభుత్వాసుపత్రుల రూపురేఖలు మారుస్తాం

- మూడో దశ పథకాన్ని కర్నూలులో ప్రారంభించిన సీఎం జగన్
- హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణాలకు శంకుస్థాపన



కర్నూలు: కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వాసుపత్రులను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అవసరమైన చోట జాతీయ స్థాయి ప్రమాణాలతో కొత్త ఆస్పత్రులు నిర్మిస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న ఆస్పత్రుల దగ్గర నుంచి బోధనాసుపత్రుల వరకు అన్ని ఆస్పత్రుల రూపురేఖలు మారుస్తామని తెలిపారు. రాష్ట్రంలో 60 ఏళ్లు, ఆ పై వయసున్న 56,88,420 మంది వృద్ధులకు వారు ఉంటున్న గ్రామ, వార్డుల్లోనే వైఎస్సార్ కంటి వెలుగు పథకం అందించే దిశగా చేపట్టిన మూడో విడత కార్యక్రమాన్ని సీఎం జగన్ మంగళవారం



కర్నూలులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవ్వాతాతలకు ఎంత చేసినా తక్కువేనన్నారు. మొత్తం 175 నియోజకవర్గాల్లో 56 లక్షల 88 వేల 420 మంది అవ్వాతాతలకు గ్రామ సచివాలయాల్లోనే కంటి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. మార్చి 1 నుంచి అవ్వాతాతలకు కంటి ఆపరేషన్లు ప్రారంభమవుతాయని తెలిపారు. 133 కేంద్రాల్లో కంటి శస్త్ర చికిత్సకై ఏర్పాట్లు చేశామన్నారు. గ్రామ వాలంటీర్లు అవ్వాతాతల ఇంటికి కళ్లజోళ్లు అందజేస్తారని తెలిపారు.

ఇక రూ. 15,337 కోట్లతో ఆస్పత్రుల రూపురేఖలు మారుస్తామని సీఎం జగన్ పేర్కొన్నారు. మొదటి దశలో రూ. 1129 కోట్లతో నాడు-నేడు. రెండో దశలో పీహెచ్‌సీ, కమ్యూనిటీ సెంటర్లలో నాడు-నేడు. రూ. 700 కోట్లతో ఏరియా ఆస్పత్రుల ఆధునికీకరణ. రాష్ట్రంలో కేవలం 11 బోధనాసుపత్రులు మాత్రమే ఉన్నాయి. మరో 16 టీచింగ్ ఆస్పత్రులు తీసుకువస్తాం. ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ ఉండేలా చర్యలు తీసుకుంటాం. నర్సింగ్ కాలేజీలు కూడా పెంచుతాం. పేదవాడికి వైద్యం అందించడానికి డాక్టర్ లేడు అన్న పదం వినపడకూడదు. ఆ దిశగా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

#### కడుపు మంటకు ఎక్కడా చికిత్స లేదు

రాష్ట్రంలో ప్రతి కుటుంబం, ప్రతి సామాజిక వర్గానికి ఏ ప్రభుత్వమూ చేయని విధంగా తమ ప్రభుత్వం మేలు చేస్తుందని సీఎం జగన్ పేర్కొన్నారు. ఇంతమంచి పాలన చేస్తుంటే.. చూసి ఓర్చుకోని వారి సంఖ్య సాధారణంగా ఎక్కువగానే ఉంటుందన్నారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు

తరువాయి 2లో..

## తెలుగు రాష్ట్రాల్లో క్రీడల ప్రాజెక్టులను వేగవంతం చేయాలి



దిల్లీ : క్రీడాశాఖ మంత్రి, అధికారులతో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తన నివాసంలో సమీక్షించారు. తెలుగు రాష్ట్రాల్లో క్రీడల ప్రాజెక్టులను వేగవంతం చేయాలని కేంద్ర క్రీడల మంత్రి కిరణ్ రిజిజుకు సూచించారు. క్రీడా రంగం అభివృద్ధికి కేంద్రం తీసుకుంటున్న చర్యలను అభినందించిన ఉపరాష్ట్రపతి.. క్రీడాభివృద్ధిలో ప్రైవేటు రంగాన్నీ భాగస్వాముల్ని చేయాలన్నారు. కళాశాలలు, వర్సిటీలు క్రీడలను ప్రోత్సహించాలని తెలిపారు. దీనికోసం ప్రత్యేక కార్యాచరణ తయారు చేసుకోవాలని సూచించారు. యూసీల రాకలో ఆలస్యం: ఉపరాష్ట్రపతితో రిజిజు నెల్లూరు జిల్లా మొగళ్లపాలెం ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ తో పాటు విజయనగరం విజ్జీ స్టేడియంలో ఇండోర్ హాల్, విశాఖ కొమ్మాదిలోని మినీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ పై వెంకయ్యనాయుడు ఆరా తీశారు. కాకినాడ క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో ఆస్ట్రో టర్ఫ్ హాకీ ఫీల్డ్ ఏర్పాటుపై మాట్లాడారు . ఇండోర్ స్టేడియాలు, ఇతర ప్రాజెక్టుల పై నిదులు విడుదల చేశామనీ .. యూసీల రాకలో ఆలస్యమవుతోందని రిజిజు ఉప రాష్ట్రపతికి తెలిపారు. దీంతో యూసీలు వచ్చాక త్వరగా మిగతా పనులు పూర్తి చేయాలని సూచించారు. సమావేశం మధ్యలో ఏపీ మంత్రి అవంతి శ్రీనివాస్ తోనూ వెంకయ్య చర్చించారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో క్రీడా వసతుల పై ఆరా తీశారు. గచ్చిబౌలిలో వసతులన్నీ బాగున్నాయని సంతృప్తి వ్యక్తంచేసిన ఆయన... అక్కడ జాతీయ స్థాయి పోటీలు నిర్వహించాలని సూచించారు. ఈ నెల 28న వరంగల్ పర్యటన ఈ నెల 28న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వరంగల్ జిల్లాలో పర్యటించనున్నారు . ఏవీవీ పాఠశాల ప్లాటినమ్ జూబ్లీ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు .

## ఏపీలో పలువురు ఐపీఎస్ అధికారుల బదిలీ... ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్వర్వుల్లో పేర్కొంది. రాష్ట్ర రోడ్‌సేఫ్టీ అథారిటీ చైర్మన్‌గా కేఆర్ఎమ్ కిషోర్ కుమార్, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా కుమార్ విశ్వజిత్‌ను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

**బదిలీల వివరాలు..**

రోడ్‌సేఫ్టీ అథారిటీ చైర్మన్‌గా కేఆర్ఎమ్ కిషోర్ కుమార్
హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా కుమార్ విశ్వజిత్
రైల్వేస్ అడిషనల్ డీజీగా బాలసుబ్రహ్మణ్యం
సీఐడీ డీఐజీగా సునీల్ కుమార్ నాయక్
గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండెంట్‌గా అభిషేక్ మహంతి
ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్‌గా వినీత్ బ్రిజ్‌లాల్ (అదనపు బాధ్యతలు)
ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్ హరికుమార్, కృపానంద త్రిపాఠిని డీజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## విండీస్‌పై భారత్ గెలుపు

వార్త 8లో..






## అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫలితాలు విడుదల



అమరావతి : పోలీస్ శాఖకు చెందిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఫలితాలు మంగళవారం విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్ర హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత, హోమ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటకరీ కిశోర్ కుమార్, డీజీపీ గౌతమ్ సవాంగ్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ చైర్మన్ అమిత్ గార్గ్‌లతో కలిసి ఫలితాలను విడుదల చేశారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా ఈ పోస్టులకు 49 మంది ఎంపికయ్యారు.

హోంమంత్రి సుచరిత మాట్లాడుతూ.. 2013 తర్వాత మళ్లీ? ఇప్పుడు రిక్రూట్‌మెంట్ చేపట్టామని తెలిపారు. పోస్టులకు ఎంపికయిన అభ్యర్థులకు త్వరలోనే శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు.కాగా ఎంపికైన అభ్యర్థులు రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి సేవలను అందిస్తారని ఆశిస్తున్నట్లు వెల్లడించారు.విభజన చట్టం ప్రకారం చాలా సంస్థలు కోల్పోయామని,ఇదే విషయమై సీఎం జగన్ కేంద్ర హోంమంత్రిని కలిసి ఏపీపీఎస్సీకి అకాడమీ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.ఏపీలో ఇప్పటికే దిశ యాప్ చట్టాన్ని ఎక్కువమంది డౌన్‌లోడ్ చేసుకుంటున్నారని, దిశకి వచ్చిన ఫిర్యాదులపై రెస్పాన్స్ బాగానే ఉందని సుచరిత వెల్లడించారు. వెయిటింగ్‌లో ఉ?న్న వాళ్లకు పోస్టింగ్‌లు ఇచ్చామని, జీతాలు ఇవ్వడం లేదని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని డీజీపీ గౌతమ్ సవాంగ్ వెల్లడించారు.

## బకాయిలను విడుదల చేయాలి

### కేంద్రాన్ని కోరిన మంత్రి కొడాలి నాని



ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు ఎఫ్‌సిఐ నుంచి రావాల్సిన నాలుగు వేల కోట్లు బకాయిలు త్వరితగతిన విడుదల చేయాలని కేంద్రాన్ని కోరినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని తెలిపారు. సోమవారం ఢిల్లీలో ఆయన కేంద్ర ఆహార శాఖ మంత్రి రాంవిలాస్ పాశ్వాన్ కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రం 92 లక్షల కార్డులను మాత్రమే గుర్తించిందని.. మొత్తం 1.30 కోట్ల కార్డులను గుర్తించాలని కేంద్రమంత్రిని కోరామని వెల్లడించారు.ఎఫ్‌సిఐ గోడౌన్‌లలో ధాన్యం నిల్వలను ఖాళీ చేయాలని విజ్ఞప్తి చేశామని పేర్కొన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన బియ్యాన్ని నిల్వ చేయడానికి గోడౌన్‌ల అవసరముందని చెప్పారు. ప్రస్తావించిన పలు సమస్యలపై కేంద్ర మంత్రి రాంవిలాస్ పాశ్వాన్ సానుకూలంగా స్పందించారని మంత్రి కొడాలి నాని వెల్లడించారు.

#### మార్గదర్శకాలు సడలింపు..

రేషన్‌కార్డుల జారీకి గతంలో మార్గదర్శకాలను

తరువాయి 2లో..

# గ్రామసభ అనుమతి లేకుండా భూసేకరణ చేయరాదు

## సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కిలో సురేంద్ర



అనంతగిరి : అరకు లోయ నియోజకవర్గం, జాతీయ రహదారి విస్తరణకు నష్టపోతున్న రైతుల వివరాలు ప్రకటించాలి''.గ్రామసభ అనుమతి లేకుండా భూసేకరణ చేయ్యారాదు.'' సీపీఎం. కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారి నిర్మాణానికి భూసేకరణ కొరకు సర్వేచేసింది.విజయనగరం నుండి వయా బొడ్డవర మీదుగా అనంతగిరి, అరకు, డుంబ్రిగుడా, హుకుంపేట, పాడేరు,చింతపల్లి మరియు కొయ్యూరు వయా రాజమండ్రి వరకు జాతీయరహదారి నిర్మించుటకు సుమారు 1575 కోట్లు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలుస్తుంది. బొడ్డవర టు అరకు వరకు ఒక( బిట్టు)రోడ్డునిర్మాణానికి 197 కోట్లు అరకు టు పాడేరు ఒక (బిట్టు )ర జాతీయరహదారి నిర్మాణ నికి 200కోట్లు నిధులు కేటహించినట్లు తెలుస్తుంది.బొడ్డవర నుండి పాడేరు వరకు జాతీయ రహదారి( 100) అడుగుల రోడ్డు నిర్మాణానికి భూసేకరణ సంబంధించి కేంద్ర రహదారి మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. నష్టపోతున్న రైతులు 21 రోజుల్లో అబ్యాంతరాలు తెలపాలని నోటిఫికేషన్ ఇచ్చింది.(1)అనంతగిరి 2 గ్రామాలు(,2)అరకు 6 గ్రామాలు(3)డుంబ్రిగుడా 13 గ్రామాలు (4)హుకుంపేట 11 గ్రామాలు (5)పాడేరు 3 గ్రామాలు మొత్తము 35 గ్రామాలు రోడ్డు విస్తరణ లో భూములపై అబ్యాంతరాలుంటే 21రోజుల్లో పిర్యాదు చెయ్యాలని నోటిఫికేషన్ ప్రకటన చేసింది.5 వ షెడ్యుల్ ప్రాంతంలో భూసేకరణ చెయ్యాలంటే తప్పకుండా గ్రామసభ అనుమతి కావాలని గ్రామసభ అనుమతి లేకుండా భూసేకరణ చెయ్యారదని సిపిఎం డిమాండ్ చేస్తుంది.

అనంతగిరి మండలంలోని బొడ్డ వర నుండి అరకు, పాడేరు, చింతపల్లి మరియు కొయ్యూరు వరకు ఎంతమంది రైతుల భూములు నష్టపోతున్నారో,ఎన్ని ఎకరాలు చెకరిస్తున్నారో వివరాలు బయట పెట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యుడు కీల్లోసురేంద్ర డిమాండ్ చెయ్యడమైనది. గ్రామసభ ఆమోదంతో భూసేకరణ జరపాలని సీపీఎం డిమాండ్ చేస్తుంది.

నష్టపోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్ట ప్రకారం న్యాయం చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది.

# బ్యాంక్ పథకాలపై అవగాహన



నర్సీపట్నం : పెదబొడ్డేపల్లి ఆంధ్రప్రదేశ్ గ్రామీణవికాస్ బ్యాంక్ మేనేజర్ గోరంట్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని అప్పన్నదొరపాలెం గ్రామంలో బ్యాంక్ పథకాలపై అవగాహన కల్పించారు. జానపద బృందంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయానికి బ్యాంకు రుణం చెల్లించడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. వ్యవసాయ బీమా గురించి వివరించారు. బ్యాంకులో ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 19న జోగుంపేటలో మహారుద్రాభిషేకం



గొలుగొండ : మండలంలోని జోగుంపేటలో గ్రామానికి చెందిన బయపురెడ్డి సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో ఈ నెల 19న శివయ్యకు మహారుద్రాభిషేకం నిర్వహిస్తున్నారు. జోగుంపేట గంగాదేవి ఆలయం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. విశ్వశాంతి కోసం నిర్వహించే ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. మరెన్ని వివరాలకు 9959867303, 9347129513 సంప్రదించాలని సురేష్ కోరారు.

# నోటు పుస్తకాలు పంపిణీ




నోటు పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

నాతవరం : మండలంలో వెన్నలపాలెం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం అమ్మ వాసవీ సేవా సంఘం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమ్మవాసవీ సేవా సంఘం అధ్యక్షులు ఇటంశెట్టి అక్కయ్యమ్మ మాట్లాడుతూ మా సేవ సంఘం ద్వారా ప్రతీ నెల స్కూల్ పిల్లలకు ఉచితంగా నోటు పుస్తకాలు, బట్టలు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా వికలాంగులకు, వృద్దులకు కూడా దుప్పట్లు, బట్టలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు పేరూరి రాయుడు(బుల్లిదొర), పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న మేఘాలయ లెజిస్లేటివ్ కమిటీ సభ్యులు



సింహాచలం : సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహ లక్ష్మీనారసింహ స్వామివారిని మేఘాలయ లెజిస్లేటివ్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే లు డా ఎం అంపరీన్, డా ఎం అజద్ జమీన్, శ్రీ శిట్లాంగ్ పాలే మొదలగు వారు మంగళవారం నాడు దర్శించుకున్నారు. సింహగిరి కి చేరుకున్న వీరికి అలయ అధికారులు ఘనస్వాగతం పలకగా తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు.

# సింహగిరి పై స్వచ్ఛ భారత్ నూతన టాయిలెట్ల పనులు పరిశీలన

## పరిశీలిస్తున్న ఈఓ వెంకటేశ్వరరావు



సింహాచలం : సింహగిరి పై శ్రీ వరాహ లక్ష్మీనార సింహ స్వామి వారి దేవస్థానం సిబ్బంది ఆలయ ఈ ఓ ఎం వేంకటేశ్వర రావు ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా సింహగిర పై గల కాటేజ్ లు చుట్టు ప్రక్కల ఉన్న చెత్త తుప్పలను తొలగించారు. అనంతరం సింహగిరి పై కార్ పార్కింగ్ వద్ద నూతనంగా చేపడుతున్న టాయ్లెట్ల నిర్మాణ పనులు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఈ ఓ మాట్లాడుతూ త్వరలో కాటేజ్ లను ఆధునీకరించి భక్తులకు అందుబాటులో కి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజ నీరింగ్ ఇతర శాఖల అధికారులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏ క్షణాన్నైనా ఎన్నికలు




శ్రీకాకుళం : శ్రీకాకుళం నగరపాలక సంస్థకు ఏ క్షణాన్నైనా ఎన్నికలు నిర్వహించుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని శ్రీకాకుళం శాసన సభ్యులు ధర్మాన ప్రసాద రావు అన్నారు. శ్రీకాకుళం నగర పాలస సంస్థలో విద్యుత్ కార్ల ప్రారంభోత్సవానికి మంగళ వారం హాజరైన ధర్మాన ప్రసాద రావు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. శ్రీకాకుళం నగర పాలక సంస్థలో ఏడు పంచాయతీలు కలిసాయని అన్నారు. త్వరితగతిన ఎన్నికలు నిర్వహించుటకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా చేపడుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలు ఒక్కొక్కటి అమలు జరుగుతున్నాయని చెప్పారు. వాటి ఫలితాలు ప్రజలకు అందుతున్నాయని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో తాగు నీరు, పారిశుధ్యం, విద్యుత్ కల్పన, విద్యుత్ దీపాలు, కుక్కల బెడద నివారణ ప్రధానమైన అంశాలని పేర్కొంటూ వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసిన అనంతరం సిబ్బంది బాగా పెరిగారని స్థానికంగానే ఆయా సమస్యలపై దృష్టి కేంద్రీకరించే అవకాశం ఉందని ఆయన వివరించారు. సచివాలయాలు ఇంకా పూర్తి స్థాయిలో గాడీన పడాలని తద్వారా మంచి ఫలితాలు ప్రజలకు చేరువ అవుతాయని అన్నారు. నగర పాలక సంస్థ అధికారులు సచివాలయాలను తనిఖీ చేసి వాటిలో లోపాలను సరిద్ధిద్దాలని, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందించి సేవలు పక్కాగా అందుటకు కృషి చేయాలని కోరారు. కుక్కలను చంపుటకు చట్టాలు నిరోధిస్తున్నాయని, వాటిని మరో ప్రాంతంలో పెట్టుటకు అవకాశాలు పరిశీలించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నగరంలో తాగు నీటి సరఫరా పరిస్థితి బాగుందని ఆయన కితాబు ఇచ్చారు. నగర పాలక సంస్థ పరిధిలో ఇంకా కొన్ని పనులు చేపట్టాల్సి ఉందని ఆయన సూచించారు. పింఛన్ల తొలగింపుపై ప్రసాద రావు మాట్లాడుతూ అనర్హులకు తొలగింపు జరిగిందన్నారు. అనర్హులకు తొలగింపును ప్రతి ఒక్కరూ సమర్ధించాలని చెప్పారు. అనర్హులను, అక్రమాలను ప్రోత్సహించరాదని హితవు పలికారు. పేదలకు, అర్హత కలిగినవారికి పన్నులు చెల్లించే వారి నుండి వచ్చే ఆదాయాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. ముఖ్యమంత్రి అవినీతిపై పోరాటం చేస్తున్నారని, అవినీతిని తొక్కి పడేస్తున్నారని చెప్పారు. ఇందుకు అందరి సహకారం అవసరమని చెప్పారు. ప్రజలు అవినీతిని ఎదిరించి నిలబడాలని సూచించారు. గతంలో స్వార్థపూరిత విధానాలతో ప్రతి ఒక్కరిని అవినీతి దిశగా నెట్టిన సంఘటలు ఉన్నాయని పేర్కొంటూ ఈ జాడ్యాన్ని భావిభారత పౌరులకు సంక్రమించకుండా చూడాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందిన దేశాల్లో అవినీతి శూన్య స్థాయిలో ఉన్న సంగతిని గుర్తు చేసారు. నగరపాలక సంస్థలో సైతం పన్నులను సక్రమంగా చెల్లంచి, సదుపాయాలను పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. పన్నుల లక్ష్యాలను సాధించాలని నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనర్ ఎం.గీతాదేవి, సహాయ కమీషనర్ శివప్రసాద్, ఆరోగ్య అధికారి డా.వెంకటరావు, నెడ్ క్యాప్ జిల్లా మేనేజర్ ఎంవికె రాజు, క్షేత్ర అధికారులు జి.శంకర రావు, జి.తిరుపతి రావు, ఇంజనీరు కె.హేమంత్ కన్నయ్య, ఇఇఎస్ఎల్ ఇంజినీర్ జి.బి.వి.ఎస్.రాజేష్, టి.శ్రీనివాస్., మునిసిపల్ మాజీ అధ్యక్షులు అంధవరపు వరం, ఎం.వి.పద్మావతి., మాజీ ఉపాధ్యక్షులు చల్లా అలివేలు., అంధవరపు సూరిబాబు, సుంకరి కృష్ణ, లక్ష్మీనారాయణ, సుగుణా రెడ్డి, రఫి తదితర అధికార అనధికారులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దారు సింహాచలం., పేరాడ తిలక్, స్థానిక వైద్య అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ప్రభుత్వాసుపత్రుల రూపురేఖలు మారుస్తాం: సీఎం జగన్

నాయుడు, ఆ పార్టీ నాయకులు కడుపు మంటతో ఇష్టారీతిన విమర్శలు చేస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీలో 2వేల వ్యాధులకు పైగా చికిత్స చేస్తున్నాం. ఇంకా క్యాన్సర్‌కు కూడా ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్యం ఉంది. కానీ, అసూయతో కూడిన కడుపు మంటకు ఎక్కడా చికిత్స లేదు. కంటిచూపు మందగిస్తే కంటి వెలుగులో చికిత్స ఉంది కానీ, చెడు దృష్టికి మాత్రం ఎక్కడా కూడా చికిత్స లేనే లేదు. వయసు మళ్లితే చికిత్సలు ఉన్నాయి కానీ, మెదడు కుళ్లితే మాత్రం చికిత్స లేనే లేదు. అలాంటి లక్షణాలున్న మనుషులను మహానుభావులుగా చూపించే కొన్ని పత్రికలు, కొన్ని ఛానళ్లు ఉన్నాయి. వాటిని బాగు చేసే మందులు కూడా ఎక్కడా లేవు అని చంద్రబాబు, ఎల్లోమీడియా తీరుపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

వీటన్నింటి మధ్య కూడా మీ బిడ్డ మీ కోసం పని చేస్తున్నాడు. నిజాయితీతో పని చేస్తున్నాడు. ప్రాంతీయ ఆకాంక్షలను గౌరవిస్తున్నాం. ప్రతి కుటుంబం, అందులో పిల్లలు అభివృద్ధిలోకి వచ్చేలా చదువులు చెప్పిస్తున్నాం. వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం మీద దృష్టి పెట్టాం. మేనిఫెస్టోలో ప్రకటించిన వాటిలో మొదటి ఏడాది కూడా పూర్తి కాకుండానే 85 శాతానికి పైగా అమలు చేసే చర్యలు తీసుకున్నాం. ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ (ఐపీహెచ్ఎస్)కు అనుగుణంగా ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నాం. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏఏహెచ్‌లు, డీహెచ్‌లతో పాటు, టీచింగ్ ఆస్పత్రులను కూడా మార్చబోతున్నాం అని సీఎం జగన్ పేర్కొన్నారు.

# బకాయిలను విడుదల చేయాలి

సడలించి మరింత ఎక్కువ మందికి వచ్చేలా నిబంధనలను సరళీకృతం చేశామని మంత్రి నాని చెప్పారు. ప్రత్యేకంగా ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ కార్డులు ఇవ్వడం వల్ల తమకు రేషన్ అవసరం లేదని స్వచ్ఛందంగా 9 లక్షల మంది కార్డులను వెనక్కి ఇచ్చేశారని పేర్కొన్నారు. ఆరు లక్షల కార్డులపై ఎంక్వయిరీ జరుగుతోంది. వాటిపై తనిఖీ చేసి అర్హులందరికీ ఇస్తాం. ఎక్కువ మంది లబ్ధిదారులు ఉండాలని లక్ష్యంతో నిబంధనలు సడలించాం. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు.

# సులభతర వాణిజ్యమే ధ్యేయం..



యువతకు అవకాశాలు లేకపోవడంతో గతంలో పారిశ్రామిక కేంద్రీకరణ జరిగిందని, మారుతున్న సమాజానికి అనుగుణంగా అందరికీ అవకాశాలు కల్పించడం వల్లే అసలైన వృద్ధి సాధ్యమవుతుందని మంత్రి వ్యాఖ్యానించారు.

పారదర్శకతతో కూడిన పారిశ్రామికాభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోందని మంత్రి గౌతమ్ రెడ్డి తెలిపారు. పారిశ్రామిక రంగం ద్వారా ఆర్థిక వృద్ధితో పాటు సమగ్ర రాష్ట్రాభివృద్ధి సాధించాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు. భారత ప్రభుత్వం నిర్దేశించుకున్న 5 లక్షల కోట్ల ఆర్థిక వృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ భాగస్వామ్యాన్ని పెంచే రూట్ మ్యాప్ ని సిద్ధం చేసుకుంటోందని మంత్రి తెలిపారు. వాతావరణ కాలుష్యం లేని, స్వచ్ఛమైన, అచ్చమైన పరిశ్రమలను రాష్ట్రంలో స్థాపించేందుకే పెద్దపీట వేస్తామని మంత్రి మేకపాటి అన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా, ఎన్ని ఆరోపణలు చేసినా, ఎలాంటి పసలేని ప్రచారం చేసుకున్నా..రాష్ట్ర ప్రజలు సగర్వంగా చెప్పుకునే పరిశ్రమలను తీసుకురావడంలో ప్రభుత్వ చిత్తశుద్ధి మరింత పెరుగుతుందని మంత్రి వ్యాఖ్యానించారు. యువతను నాణ్యమైన శ్రామిక శక్తిగా తీర్చిదిద్దేందుకు కావలసిన నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు మంత్రి మేకపాటి. వేగంగా పారిశ్రామికాభివృద్ధి సాధించేందుకు అవసరమైన చర్యలపై దృష్టి సారించామన్నారు. రాష్ట్రంలో పుష్కలంగా ఉన్న సహజవనరులను ఉపయోగించుకుంటూ సులభతర వాణిజ్యంతో పాటు ఖర్చు తక్కువ వ్యాపారానికి ప్రాధాన్యతనివ్వనున్నట్లు ఆయన చెప్పారు. ఉపాధి అవకాశాలు పెంచే విధంగా సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమల పరిపుష్ఠి కోసం ఇప్పటికే వైఎస్ఆర్ నవోదయం పథకాన్ని తీసుకువచ్చామని, దీంతో ఊహించని, కచ్చితమైన మార్పులు తథ్యమని మంత్రి వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలలోనూ ఆర్థిక సుస్థిరత సాధించే వీలుగా, ఆహార భద్రతను పాటించి, ఆహార వృథాను తగ్గించేలా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.

పారిశ్రామిక నగరం, పోర్టుల స్వర్గధామమైన విశాఖ నగరం ఇప్పటికే రాష్ట్ర జీడీపీలో 14 శాతం వాటా కలిగి ఉందని, ఉక్కు, పరిశ్రమలు, తవ్వకాలు, జింక్, శుద్ధి, ఎలక్ట్రానిక్, వస్త్ర పరిశ్రమల వంటి అన్ని రకాల పరిశ్రమలకు అనువైన విశాఖను విశ్వనగరంగా నిలబెడతామని మంత్రి తెలిపారు. వ్యాణిజ్య సంబంధాలు, వ్యవస్థాపక, నిరంతర ఆర్థిక వైవిధ్యీకరణ, పారిశ్రామిక నవీకరణ , సాంకేతిక ఆవిష్కరణలతో ఎంఎస్ఎమ్ఈలను బలోపేతం చేసే చర్యలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తామని మంత్రి స్పష్టం చేశారు. నిజనిర్ధారణ కమిషన్ తో ఎప్పటికప్పుడు వాస్తవాలను తెలుసుకుంటూ సరికొత్త ఆలోచనలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. అనుభవం, పాఠాలు నేర్చుకుంటూ అభివృద్ధివైపు అడుగేస్తూ ఏపీని రోల్ మోడల్ గా నిలపడమే లక్ష్యంగా సాగుతామన్నారు.

ఈ అవగాహన సదస్సు తర్వాత మంత్రి గౌతమ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలోలాగా అనవసర ఆర్భాటాలు, ఆడంబరాలకు వెళ్లమని మంత్రి అన్నారు. ఎన్ని అవాంతరాలు తెచ్చినా, ఎన్ని అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేసినా చిత్తశుద్ధితో ముందుకు వెళతామని, అంకితభావాన్ని ఆచరణలో పెట్టి చూపిస్తామని మేకపాటి అన్నారు. మిలీనియం టవర్స్ లో ఉన్న ఐ.టీ కంపెనీలు, రాష్ట్రం నుండి పరిశ్రమలు వెళ్లిపోతున్నాయని ఓ వర్గం సామాజిక మాధ్యమం వేదికగా చేస్తున్న ప్రచారం అంతా అసత్యమని మంత్రి మరోసారి పునరుద్ఘాటించారు. అదానీ గ్రూపు రాష్ట్రంలో రూ.70 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాలనుకుందన్న ప్రకటన గత ప్రభుత్వం ప్రచారం కోసం వాడుకున్నదే తప్ప అసలు వాస్తవం వేరని ఆ సంస్థ ప్రతినిధులే చెప్పినట్లు మంత్రి స్పష్టం చేశారు. అదానీ గ్రూపు డేటా సెంటర్ ఏర్పాటుకు మరో ప్రత్యామ్నాయ ప్రాంతాన్ని చూపేందుకు నిబద్ధతతో ముందుకు వెళుతున్నామని మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అన్నారు.



# ఎస్డీఐకి మరో ప్రతిష్టాత్మక అవార్డు



విశాఖపట్నం : దీన దయాళపురంలో హిందుస్థాన్ పెట్రోలియ కార్పొరేషన్ లిమిటెడ్ వారిచే నిర్వహింపబడుతున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ కు ఎనర్జీ మరియు ఎన్విరాన్మెంట్ ఫౌండేషన్ వారి గ్లోబల్ సీఎస్సార్ గోల్డు అవార్డు దక్కింది.

సోమవారం నాడు న్యూ ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పూర్వ సుప్రీం కోర్టు జడ్జి స్వతంత్ర కుమార్ చేతులమీదుగా 10 వ ప్రపంచ పెట్రో-కోల్ కాంగ్రెస్ సభలో సంస్థ ప్రతినిధులు మహేష్, పల్లి శ్రీనివాసరావు, శివార్తి గోయల్ లు అందుకున్న ఈ అవార్డు నైపుణ్య శిక్షణ్ మరియు ఉపాధి కల్పనా రంగంలో సామాజిక సంక్షేమానికి కట్టుబడి హెచ్పీసీఎల్ చేసిన కృషికి దక్కిన గౌరవంగా సంస్థ ముఖ్య కార్యనిర్వాహక అధికారి కె.నగేష్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.

కార్యక్రమంలో తీసిన కొన్ని చిత్రాలను జతపరచుచున్నాము.

## వైభవంగా ఐదుగ్రామాల ఇలవేల్పు

# శ్రీ దుర్గాలమ్మతల్లి తీర్థ మహోత్సవం

సబ్బవరం : మండల కేంద్రంలోని సబ్బవరం మేజర్ పంచాయతీలోని ఐదు గ్రామాల ఇలవేల్పు తల్లి, భక్తులు అడిగిన కోరికలు తీర్చే చల్లని తల్లి, శ్రీ దుర్గాలమ్మ తల్లి తీర్థ మహొూత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. మంగళవారం ఉదయం నాలుగు గంటల నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు దూప దీప వైద్యులతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు కుంకుమ పూజలు, నిర్వహించారు. గుడి ఆవరణలో భక్తుల ఆధ్వర్యంలో ఉచితంగా ప్రసాదాలు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి బారులు తీశారు, సాయంత్రం ఐదు గంటల నుంచి స్వామి గరిడీలు, చిడతల భజనలు, భారీ మందుగుండు సామగ్రితో, కోలాటాలతో వైభవంగా తీర్థం జరిగింది. రాత్రి 7 గంటలకు డాన్స్ బేబీ డాన్స్ అను సంస్కృత కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దనిమిరెడ్డి శ్రీనివాసరావు కర్రి బాబు,కోరాడ శ్రీనివాసరావు, బర్ల రమణ, జి.నాని, దెడ్డం ప్రసాద్, జి.కృష్ణ ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# గాజుల అలంకరణలో శ్రీ దుర్గాలమ్మ

**ఈనెల 21న మహాశివరాత్రి వేడుకలు; 22న వార్షికోత్సవ వేడుకలు**

విశాఖపట్నం : గాజుల అలంకారంలో శ్రీ దుర్గాలమ్మ. పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు మంగళవారం గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి అమ్మవారికి విశేష అర్చనలు. కుంకుమ పూజలు నిర్వహించారు. భవానీ భక్తులు అమ్మవారిని విశేషంగా కొలిచారు. ఈనెల 21న మహాశివరాత్రి వేడుకలు. 22న వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో కే. శిరీష తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీ అమ్మవారికి బుధవారం సాయంత్రం 4గంటలకు దీపాలంకరణ చేస్తారని తెలిపారు.

# వుడా కాలనీలో జోనల్ కమిషనర్ పర్యటన



మధురవాడ : మహా విశాఖ జోన్ వన్ పరిధి 5వ వార్డు మిథిలాపురి వుడా కాలనీలో జోనల్ కమీషనర్ బి.రాము పర్యటించారు. కాలనీ వాసుల ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ప్రధానంగా పార్కులు అభివృద్ధి, రహదారులు, కాలువాలు మరియు గెడ్డలుతదితర సమస్యలను కాలనీ వాసులు జోనల్ కమిషనర్ దృష్టికి తెచ్చారు, ఈ పర్యటనలో వైసీపీ 5వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పి.వి.జి అప్పారావు, యం.వి. రమణమూర్తి, పిళ్లా సూరిబాబు, యన్.బాబ్జీ, పి.అప్పన్న, జగుపిల్లి నరేష్, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, సచివాలయ సెక్రటరీలు, వార్డు వాలంటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోర్టు కాలుష్యంపై తక్షణం స్పందించండి

**కాలుష్య నియంత్రణ మండలికి చైతన్యస్రవంతి లేఖ**

**అవసరమైతే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయిస్తాం - డాక్టర్ షిరీన్ రహమాన్**



విశాఖపట్నం : పోర్టుట్రస్ట్ వెదజల్లుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తక్షణం స్పందించాలని కోరుతూ కాలుష్యంపై పోరుబాట పట్టిన చైతన్యస్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అమరావతిలోని ఏపీ పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఛైర్మన్‌కు ఒక లేఖ రాసింది. సాధారణంగా ఫిబ్రవరి నుండి ఆగస్టు వరకు సౌత్ వెస్ట్ విండ్స్ (నైరుతి గాలులు) వీస్తుం టాయని వీటి వల్ల పోర్టు కాలుష్యం పట్టణంపై ప్రభావం చూపిస్తోందని చైతన్యస్రవంతి అధ్యక్షురాలు డాక్టర్ షిరీన్ రహమాన్ చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు విశాఖపట్నం పోర్టుట్రస్ట్ కెమికల్ స్ప్రిక్లింగ్ చేయాలని నిర్ణయించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి కోసం లేఖ రాసినప్పటికీ ఇంతవరకు కాలుష్య నియంత్రణ మండలి స్పందించకపోవడం దురదృష్ట కరమన్నారు. కాలుష్య ప్రభావంతో పాతబస్తీతో పాటు ఇతర ప్రాంతాల్లో ఇళ్లల్లోకి దుమ్ము, ధూళి వస్తోందని దీనివల్ల ప్రజలు వ్యాధులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తపరిచారు. కాలుష్య నియంత్రణ కోరుతూ 2017 మార్చి 8న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో డబ్లూపి నెంబర్ 9328 (2009)తో రిట్ పిటీషన్ వేశామని గుర్తు చేశారు. నాక్ ఎన్ఎఎక్యూ స్టాండర్డ్ పారామేటర్స్‌కు అనుగుణంగా కాలుష్య నియంత్రణపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనెల 4వ తేదీన తాము పోర్టు అధికారులతో పాటు వేదాంత యాజమాన్యాన్ని కలిశామని పరిస్థితులను వారికి వివరించినట్లు తెలియజేశారు. స్ప్రేపింగ్ మిషన్లతో కాలుష్య నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు పోర్టు అధికారులు పేర్కొన్నప్పటికీ తాము సంతృప్తికరంగా లేమన్నారు. గత ఆరునెలలుగా పరిస్థితులు చేయి దాటిపోయాయని కాలుష్యం ఏ మేరకు నగరంపై ప్రభావం చూపిస్తోంది అనే విషయాన్ని ఆంధ్రాయూనివర్సిటీ ప్రొఫెసర్ బాలా ప్రసాద్ లెక్కలతో పాటు పోర్టు అధికారులకు వివరించినట్లు చెప్పారు.

రానున్న ఆరు నెలల్లో సౌత్, వెస్ట్ విండ్స్ ప్రభావం తీవ్రంగా ఉంటుందని దీనివల్ల పోర్టు వైపు నుంచి వీచే గాలుల వల్ల కాలుష్యం మరింత ప్రభావం చూపించనుందని, కాలుష్య నియంత్రణకు పోర్టు అనుసరిస్తున్న మార్గాలను సమగ్రంగా పరిశీలించి తగు అనుమతులు కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉండగలుగుతారని చెప్పారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సకాలంలో స్పందించనట్లయితే తాము మరోసారి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయిస్తామని డాక్టర్ షిరీన్ రహమాన్ స్పష్టం చేశారు.

# గీతం ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా విశేష సేవలు




సాగర్‌నగర్ : స్థానిక చినగదిలి వాడపాలెం మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బయో టెక్నాలజీ విభాగం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిభిరాన్ని మంగళవారం గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ యువత సామాజిక సేవా కార్య క్రమాల ద్వారా మానవ సంబంధాల ప్రాధా న్యతను అర్ధం చేసుకోవా లన్నారు. ఏ రంగంలో ఉన్నా సమాజం పట్ల బాధ్యతను మరవ కూడదన్నారు. గీతం విద్యార్థులు పాఠశాలలను దత్తతకు స్వీకరించి నిరంతర కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో స్ఫూర్తి నింపుతున్నారని కొనియాడారు. గీతం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాఠశాల నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. కార్య క్రమంలో ఎన్ఎస్-ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, బయో టెక్నాలజీ విభాగం అధిపతి ప్రొపెసర్ షేక్ ఖాశింబీ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.హెచ్ మురళీ మోహన్, గీతం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.గోపీనాద్, పాఠశాల ప్రిన్సిపాల్ దీక్షితులు తదితరులు పాల్గొన్నారు. 100 మందికి పైగా ఎన్ఎస్-ఎస్ వలంటీర్లు మూడు రోజుల పాటు పాఠశాల విద్యార్థులతో గడిపి వారికి వివిధ పోటీ లను నిర్వహించనున్నారు. పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు.విద్యార్థులకు నోటిపుస్తకాలను పంపిణీ చేశారు. బాలికలకు ఆరోగ్య పరమైన సూచినలు చేశారు.

# శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ మహోత్సవ పోస్టర్‌ను విడుదల చేసిన మంత్రి అవంతి



భీమునిపట్నం : భీమిలి గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ మహొూత్సవముల పోస్టర్‌ను రాష్ట్ర మంత్రి ముత్తెంశెట్టి శ్రీనివాసరావు మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ గౌరవ అధ్యక్షుడు ముత్తెంశెట్టి మహేష్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వాసుపల్లి ఎల్లాజీ ( రంగ ), ప్రధాన కార్యదర్శి అప్పికొండ. అప్పలనాయుడు , కోశాధికారి ఎచ్చెర్ల హరి,ఆర్గనైజింగ్ సెక్రటరీ, కాసరపు చిన ఎల్లాజీ, కోఆర్గనేటర్ కోంద్రు రామ సూరప్పడు. మైలపల్లి షణ్ముఖరావు, ఎస్ కరుణా కర్ రెడ్డి, ఎ. నర్సింగ రావు, ఆర్.ప్రభాకర్ నాయుడు, ఆది శేషు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ ఒకటి నుండి బిఎస్ VI అమలు



విశాఖపట్నం: ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో జిల్లాలో ఉన్న అందరూ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమావేశంలో ఉప రవాణా కమిషనర్ జి.సి.రాజరత్నం మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఏప్రిల్ ఒకటో తారీఖు నుండి అన్ని షోరూంలలో బిఎస్ VI కలిగిన వాహనములను మాత్రమే అమ్మవలెనని మరి ఏ ఇతర వాహనములు అమ్మకూడదని తెలియ జేశారు. ఈ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకొనబడునని తెలియజేశారు. అలాగే షోరూంలోనే హెచ్ఎస్ఆర్‌పి నంబర్ ప్లేట్లను వినియోగదారులకు ఇవ్వాల్సిందిగా తెలియజేశారు.

వాహనం ఖరీదు కంటే తక్కువ ఇన్వాయిస్ ఖరీదుతో వాహనమును అమ్మినట్లయితే అది మా దృష్టికి వచ్చి నట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకొనబడునని తెలియజేశారు.

# జివిఎంసి బాల్యం ప్రాజెక్టు అభివృద్ధికి

**సిఎస్ఆర్ క్రింద రూ.38.53 లక్షల రూపాయలు అందజేసిన ఆంధ్రా పెట్రో కెమికల్స్ లిమిటెడ్**



విశాఖపట్నం : జివిఎంసి లో బాలల ఆరోగ్యం, విద్యా, వికాసం కొరకు నడుపుచున్న బాల్యం ప్రాజెక్టు అభివృద్ధికి గాను చేయూత అందించవలసినదిగా వివిధ పరిశ్రమల యాజమాన్యలకు జివిఎంసి కమిషనర్ ఇచ్చిన పిలుపు మేరకు ఆంధ్రా పెట్రో కెమికల్స్ లిమిటెడ్ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్) క్రింద బాల్యం కేంద్రాలలో ఫర్నిచర్ మరియు టాయిలెట్స్ ఏర్పాట్లు నిమిత్తం రూ.38, 53,700/- లు మంజూరు చేయగా, కంపెనీ ప్రెసిడెంట్ కె.నరసప్ప, జివిఎంసి బాల్యం అధికారి రత్నకుమార్‌కి చెక్‌ను అందజేశారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద నిధులు మంజూరు చేసినందుకు కమిషనర్ డా.జి.సృజన ఆంధ్రా పెట్రో కెమికల్స్ లిమిటెడ్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమములో సంస్థ ప్రెసిడెంట్‌తో పాటు జనరల్‌మేనేజర్ (హెచ్.ఆర్) పి.ఎస్.ఎన్.మూరి పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే జగన్ ధ్యేయం



అనకాపల్లి : అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథాకలు అందించడమే ధ్యేయంగా సిఎం జగన్ పనిచేస్తున్నారని దానికి అనుగుణంగా అందరూ పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వైసీపీ నాయకులు దాడి జయవీర్ అన్నారు. పట్టణంలో 15,18,19,20, 22, 23 వార్డుల సచివాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా సెక్రటరీలతో వాలంటీలతో మాట్లాడుతూ ప్రజలకు సేవకులుగా ఉండాలని, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. అలాగే రిజక్ట్ అయిన అర్హులకు ఫించన్లను మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌కె నాయుడు, ఎస్. బాల, జయవీర యువ సేనసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సామెతల పుట్ట

జానపదుల జీవితం నిండా పేదరికమే పరుచుకొని ఉంటుంది. అలాగని వాళ్లు ఎప్పుడూ తాము పేదలమని, పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయని బాధపడరు. జీవితం ఎట్లా పలకరిస్తే అట్లానే దాన్ని అనుభవించి ఉన్నంతలో జీవితాన్ని ఆనందమయం చేసుకుంటారు. ఆ జీవితానుభవం నుంచే అనేక సామెతల్ని ఆయా సందర్భాలకు అనుగుణంగా సృష్టించుకొని వ్యవహారాన్ని మరింత సునాయాసపరుచుకుంటారు. ఇలా కొనసాగుతున్న జీవితం నుంచి అనేక సామెతలు పుడతాయి. సామెతలు ప్రసంగానికి దీపాల్లాంటివి. సామెతలను సందర్భోచితంగా వాడితే అవి సంభాషణను కాంతివంతం చేస్తాయి. అల్పాక్షరాలలో అనల్పార్థ రచన అనే వాక్యానికి అక్షర నిదర్శ నం సామెతలు. సామెతల అధ్యయనాన్ని పరెమియాలజీ అంటారు. సామెతల సేకరణను పరెమియోగ్రఫీ అంటారు. జానపద విజ్ఞానంలోని అన్ని అంశాలలాగే సామెతలు కూడా సాంప్రదాయకమైనవి. వాటి ప్రత్యేకత వివేకవంతమైనవి కావడం, సంక్షిప్తంగా ఉండటం.(డాక్టర్ సుందరం, ఆర్వీయస్ ఆంధ్రుల జానపద విజ్ఞానం పుట.172) సామెత అనే మాట సామ్యత నుంచి వచ్చిందని పరిశోధకులు చెప్తారు. అందుకే చాలా సామెతల్లో ఒక వస్తువును మరో వస్తువుతో పోల్చి చెప్పడం కనిపిస్తుం ది. సామెతలు సాధారణంగా ఒక వాక్యంలోనే ఉంటాయి. తక్కు వ సందర్భాల్లో మాత్రమే రెండు లేదా మూడు వాక్యాలకు విస్తరిస్తాయి. సామెతలు సరళమైన భాషలో, ప్రజాబాహుళ్యంలో ఎక్కువ ప్రచారంలో ఉంటాయి. సామెతలను ఛందో దృష్టితో చూస్తే అనేక పద్య లక్షణాలు కూడా కనిపిస్తాయని వ్యాకరణకారులు, ఛందోవేత్తలు గుర్తించిందే. పదునైన భావాల్ని పదునైన మాటల్లో చెప్పడం సామెత లక్షణం. చెప్పే విషయాన్ని సాధ్యమైనంత సూటిగా చెప్తాయవి. మానవుని దీర్ఘానుభవం ఆధారంగా రూపుదాల్చిన సంక్షిప్త వాక్యాలు కావడం చేత సామెతలకు ఈ తీక్షణత లభ్యమైందని చెప్పవచ్చు.(పై పుస్తకమే). అంతేగాక సామెతలు తరతరాలు తరచి చూసిన జీవితాలు, వడబోసిన అనుభవాలు రాబోయే తరాలకు పరంపరగా అందించే వారస త్వ మౌఖిక విజ్ఞానం సామెతలు. మనుషులెన్ని తీర్లో, భావనలెన్ని తీర్లో సామెతలన్ని తీర్లు. సన్నివేశానికి, సందర్భానికి తగినట్లు అర్థవంతంగా ఒదిగే గొప్ప సామెతలెన్నో (సిధారెడ్డి నంది ని, తెలంగాణ సామెతలు గ్రంథానికి రాసిన ముందు మాట). సామెతలు ఎప్పుడు పుట్టాయంటే.. మానవుల అనుభవ సారాన్ని ప్రతి సామెత గర్భీకరించుకుంటుందని చెప్పవచ్చు. సామెతలు ఏ ప్రాంతంలో పుట్టాయి? ఏ కాలంలో పుట్టాయో అందులో ఉన్న ఒక పదాన్ని ఆధారంగా చేసుకొని అంచనా వేయవచ్చు. వేదకాలం నుంచి ఈనాటి ఆధునిక గ్రంథాల దాకా సామె తలు అనేక గ్రంథాల్లో నిక్షిప్తం చేయబడి ఉన్నాయి.

సామెతల్ని కూడా స్థూలంగా రెండువిధాలుగా విభజిస్తారు. 1. అకారాదిగా 2. వస్తుపరంగా. వస్తువును బట్టి సామెతలను అధ్యయనం చేయడమే సమంజసమైందని చాలామంది పరిశోధకులు చెప్పారు. తల్లిని బట్టి బిడ్డ.. నూలును బట్టి బట్ట... తడి గుడ్డతో గొంతు కోసినట్లు.. తనదాకా వస్తే కాని తెలియదు.. తమ్ముడు తనవాడైనా ధర్మం సరిగా చెప్పాలి.. తవ్వికొద్దీ పెంకాసులెల్లినట్టు.. జానపదుల జీవితం నిండా పేదరికమే పరుచుకొని ఉంటుం ది. అలాగని వాళ్లు ఎప్పుడూ తాము పేదలమని, పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయని బాధ పడరు. జీవితం ఎట్లా పలకరిస్తే అట్లానే దాన్ని అనుభవించి ఉన్నంతలో జీవితాన్ని ఆనందమ యం చేసుకుంటారు. ఆ జీవితానుభవం నుంచే అనేక సామెత ల్ని ఆయా సందర్భాలకు అనుగుణంగా సృష్టించుకొని వ్యవహారాన్ని మరింత సునాయాస పరుచుకుంటారు. ఇలా కొనసాగుతున్న జీవితం నుంచి అనేక సామెతలు పుడతాయి. అగ్గువ అమ్మనియ్యది ఫిరం కొననియ్యది.. ఉంటే అమీర్‌సాబ్ లేకుంటే ఫకీర్‌సాబ్.. ఉంటే ఉగాది లేకుంటే శివరాత్రి.. ఉన్ననాడు ఉట్ల పండుగ లేని నాడు లొట్ల పండుగ.. పల్లీయులు తమకు ఏ ఆపద వచ్చినా, ఏ నష్టం వచ్చినా దాన్ని తమ అదృష్టమే ఇలా ఉందని భావిస్తారు. ఈ జీవితం ఇంతేనని సరిపుచ్చుకొని లేని దానికోసం పాకులాడరు.దక్కేది దక్కక మాన దు. దక్కనిది తమ దరికే రాదనే ఒక నిర్లిప్తతత ఉంటుంది. ఆ మాసనిక సంచలనం నుంచి అనేక సామెతలు పుడతాయి. అవి సంభాషణను ఇంకొంత పదునుదేరేలా నడిపిస్తాయి. అచ్చిరాని కాలానికి అడుక్కతినబోతే చేతిలున్న చిప్పపోయిందట.. అధమునికి ఆలయ్యేకంటే బలవంతునికి బానిసయింది మేలు.. ఉప్పోడు చెడె, పప్పోడు చెడె, తమలపాకోడు తమాం చెడె.. ఊహలు ఊళ్లేలుతుంటే కర్మ కట్టెలు మోసిందట.. జానపదులు సాధారణంగా దానశీలురు. ఆత్మగల్ల మనుష లు. సాటి మనిషికి సాయం చేసే మనస్తత్వం గలవారు అయితే అందరు అలాగే ఉండరు కదా! కొందరు పిసినారితనాన్ని ప్రదర్శించి ఏమో సంపాదించాలని తాపత్రయపడుతుంటారు. అటువంటి వారికి పల్లీయులు తమదైన శైలిలో చురకలు అంటిస్తుంటారు.

# ఎస్.ఎం.సిలో నాలుగు విద్యుత్ కార్లు ప్రారంభం




శ్రీకాకుళం : శ్రీకాకుళం నగరపాలక సంస్థలో నాలుగు విద్యుత్ కార్లను ప్రారంభించారు. స్థానిక శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు విద్యుత్ కార్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా మంగళవారం హాజరై కార్లను ప్రారంభించారు.

రాష్ట్ర ప్రభుత్వ సంప్రదాయ ఇంధన సంస్థ (న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్మెంటు కార్పొరేషన్) మరియు ఇఇఎస్ఎల్ (ఎనర్జీ ఎఫీషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్) సంయుక్త ఆధ్వర్యంలో నగర పాలక సంస్థకు విద్యుత్ కార్లను సమకూర్చారు. విద్యుత్ కార్లు సమకూరడం శుభసూచకమని ధర్మాన ప్రసాద రావు అన్నారు. శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం లేకుండా విద్యుత్ వాహనాలు ప్రయోజనకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ వాహనాలు అధికారుల పని సామర్థ్యాన్ని పెంచుటకు మరింతగా ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. ఒక విద్యుత్ కారు ఖరీదు రూ.11.80 లక్షలు కాగా ఆరు సంవత్సరాల కాలానికి నెలకు రూ.20 వేలు చెల్లింపు ప్రాతిపదికన వీటిని సమకూర్చారు. ఒకసారి పూర్తిగా ఛార్జింగు చేయడం వలన 130 కిలోమీటర్ల మేర ప్రయాణించే అవకాశం ఉంటుంది. ప్రాథమిక దశలో వంద కిలోమీటర్ల వరకు ఎటువంటి ఆటంకం ఉండదు. పూర్తి ఛార్జింగు చేయుటకు 15.55 యూనిట్లు అవసరం కాగా ఒక యూనిట్ ధర రూ.6.95 గా ఉంటుంది. వాహనం లేదా బ్యాటరీ వారంటీ సమయం 5 సంవత్సరాలు లేదా లక్ష కిలో మీటర్లుగా నిర్ణయించారు. ఆరు సంవత్సరాల అనంతరం వాహనాన్ని సమకూర్చిన సంస్థలకు తిరిగి ఇచ్చి వేసే వెసులుబాటు ఉంది. ఐదు గురు కూర్చునే అవకాశం ఉంది. విద్యుత్ కార్ల వినియోగం వలన ఇంధనంపై తక్కువ ఖర్చు, పెట్రోలియం దిగుమతులపై తక్కువగా ఆధారపడే అవకాశం, కాలుష్యకారకాలు తగ్గుదల తదితర ప్రయోజనాలు ఉన్నాయని నెడ్ క్యాప్ జిల్లా మేనేజర్ ఎంవికె రాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనర్ ఎం.గీతాదేవి, సహాయ కమీషనర్ శివప్రసాద్, ఆరోగ్య అధికారి డా.వెంకటరావు, నెడ్ క్యాప్ క్షేత్ర అధికారులు జి.శంకర రావు, జి.తిరుపతి రావు, ఇంజనీరు కె.హేమంత్ కన్నయ్య, ఇఇఎస్ఎల్ ఇంజినీర్ జి.బి.వి.ఎస్.రాజేష్, టి.శ్రీనివాస్., మునిసిపల్ మాజీ అధ్యక్షులు అంధవరపు వరం, ఎం.వి.పద్మావతి., మాజీ ఉపాధ్యక్షులు చల్లా అలివేలు., అంధవరపు సూరిబాబు, సుంకరి కృష్ణ, లక్ష్మీనారాయణ, సుగుణా రెడ్డి, రఫీ తదితర అధికార అనధికారులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని మతిస్థిమితం లేని యువతి ఆత్మహత్య

కంచరపాలెం : మతిస్థిమితం లేని యువతి ఉరి వెసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డ ఘటన ఎయిర్ పోర్ట్ జోన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. యువతి ఆత్మహత్య కు సంబంధించి ఎయిర్ పోర్ట్ జోన్ పోలీసు లు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా మందసా మండలం రంగనాద పురం ప్రాంతానికి చెందిన పందిరి లోలాచి ( 23 ) ఆమే తండ్రి అర్జున్ ఆనారోగ్యం మ ృతి చెందాడు. అయితే పందిరి లోలాచి మానసిక వ్యాధితో బాధపడుతూ ఉండేది స్థానికులు ఆమెకు 2017 లో విశాఖ ఆర్.అండ్.బి కూడలి వద్ద నున్న కేర్ .అండ్ .లవ్ పౌండేషన్ లో చేర్పించారు. అయితే ఆమెకు నిత్యం మందులతో పాటుగా ప్రతి ఆరు నెలలకు ఒక్క సారి రక్తం ఎక్కించాల్సి ఉంది . ఇదే క్రమంలో ఆమే ఇప్పటికే పలుమార్లు ఆత్మహత్యకు పాల్పడటంతో నిర్వహకులు గుర్తించి ఆమేకు చికిత్సను అందిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో పౌండేషన్ లో ఉన్న దివ్యంగులైన మిగిత పిల్లకు నిర్వహకులు స్నానం చేయిస్తున్న సమయంలో గదిలోకి వెళ్ళిన లోలాచి గదిలో తలుపుకి గడియ పెట్టి తలుపు కటన్ హుక్కుకు చున్నీతో ఉరి వెసుకొని ఆత్మహత్యకు పాల్పడింది . విశయం తెలుసున్న ఎయిర్ పోర్ట్ జోన్ పోలీసు లు ఘటన స్థలానికి చేరుకొని పౌండేషన్ నిర్వహకుల వద్ద వివరాలు సేకరించారు . మ ృతదేహాన్ని శవ పరిక్ష నిమిత్తం కేజిహెచ్ కు తరలించారు ఎస్ .ఐ మహేశ్వరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**కంచరపాలెం పరిధి జోహర్ లాల్ నగర్‌లో :**

కంచరపాలెం పరిది జోహార్ లాల్ నగర్ లో మతి స్థిమితం లేని మహిళా ఫ్యాన్ కు ఉరి వెసుకొని ఆత్మహత్య కు పాల్పడింది. ఇందుకు సంబంధించి కంచరపాలెం పోలీసు లు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. కంచరపాలెం పరిది జోహార్ లాల్ నగర్ వద్ద నివాసముంటున్న దివిలి జయలక్ష్మి (48) ఆమె భర్త గత యాడాది మ ృతి చెందాడు.

గత కొంత కాలంగా మానసిక వ్యాధి తో బాధపడుతున్న జయలక్ష్మి కి సంవత్సరం నుండి ప్రభుత్వ మానసిక వైద్య శాలలో చికిత్సను అందించారు. ఇటీవలే ఇంటికి వచ్చిన ఆమే సోమవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో అందరు నిద్రిస్తూ ఉండగా జయలక్ష్మి ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వెసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఇది గమనించిన ఆమే కుమార్తె మానస కంచరపాలెం పోలీసు లకు పిర్యాదు చేసింది . విశయం తెలుసుకున్న పోలీసు లు కుటుంబీకుల వద్ద వివరాలు సేకరించి మృతదేహన్ని శవ పరిక్ష నిమిత్తం కేజిహెచ్ కు తరలించారు .కేసును కంచరపాలెం సి.ఐ కృష్ణరావు నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు.

# మహాశివరాత్రికి 120 ప్రత్యేక బస్సులు

### ప్రజా రవాణా శాఖ డిప్యూటీ కమీషనరు జి.వరలక్ష్మి

శ్రీకాకుళం : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం 120 అదనపు బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రజా రవాణా శాఖ (ఆర్.టి.సి.) డిప్యూటీ కమీషనరు జి.వరలక్ష్మి తెలిపారు. మంగళవారం ప్రజా రవాణా శాఖ (ఆర్.టి.సి.) కార్యాలయంలోని డిప్యూటీ కమీషనరు ఛాంబరులో పత్రికా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అదనంగా 120 ప్రత్యేక బస్సులను వేసామని తెలిపారు. గతేడాది శివరాత్రి సందర్భంగా 100 బస్సులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీకాకుళం 1,2వ డిపోలు మరియు పాలకొండ నుండి రామతీర్థాలకు 60 బస్సులు, శ్రీకాకుళం నుండి శ్రీముఖలింగం దేవాలయానికి 10 బస్సులు, పలాస నుండి సాబకోటకు 40 బస్సులు, టెక్కలి నుండి రావివలసకు 10 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అవసరం మేరకు మరిన్ని అదనపు బస్సులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. భక్తులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగపరచు కోవాలని కోరారు. మెరుగైన సేవలను అందించడానికి ప్రజా రవాణా శాఖ కృషి చేస్తున్నదని తెలిపారు.

ఈ సమావేశంలో ప్రజా రవాణా శాఖ 1వ మరియు 2డిపో మేనేజర్లు వి.ప్రవీణ, టి.కవిత, పి.ఆర్.ఓ. బి.ఎల్.పి.రావు, తదితరులు పాల్గొన్నారు.



భీమిలి నియోజకవర్గంలో మార్కెట్ కమిట ఛైర్మన్‌గా దాట్ల వెంకట అప్పల ప్రసాద్ రాజును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. నియామక పత్రాన్ని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అందజేశారు. వైస్ ఛైర్మన్‌గా కోరాడ పాపారావు నియమితులైనారు. కమిటీలో 15 మంది సభ్యులుగా ఉంటారు. మార్కెట్ కమిటీ లో నియమితులైన వారిని అభినందించారు.

# నేడు విద్యుత్ సరపరా ఉండని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను బక్కన్నపాలెం 33/11కెవి పీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు ఎబి స్విచ్ మరమ్మ త్తులు కారణంగా ఈ రోజు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆర్ ఎచ్ కాలనీ, సౌండ్ అండ్ సౌండ్ లే అవుట్, బాబా కాలేజీ రోడ్, సిద్ధార్థ నగర్, సాయి బాబా గుడి ప్రాంతం, హౌసింగ్ బోర్డు కాలనీ, JNNURM కాలనీ,

శంబువానిపాలెం తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజినల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు

గొలుగొండ: ఈ నెల 21, 22, 23 మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా గొలుగొండ గ్రామం నుంచి దారమఠం శివాలయా లకు భక్తులు తరలించడానికి 20 ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు సిహెచ్.సూర్య పవన్‌కుమార్ తెలిపారు.

# పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ జన్మదిన వేడుకలకు సబ్బవరంలో క్రీడా పోటీలు నిర్వహణ

### - జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కోటన రాము

సబ్బవరం : పెందుర్తి ఎమ్మెల్యే అదిప్ రాజ్ జన్మదిన వేడుకలు సందర్భంగా సబ్బవరం కాలేజీ మైదానంలో వాలీబాల్, కబాడీ క్రీడాపోటీలను నిర్వహిస్తున్నామని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కోటన రాము విలేకర్ల కి మంగళవారం తెలియజేశారు. మేజర్ పంచాయతీ లో భాగమైన పాత రోడ్ లో ఉన్న బీసీ కార్యాలయంలో మంగళవారం కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి కోటాన రాము ,అజయ్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ సెల్ అధ్యక్షులు కోటన రాము మాట్లాడుతూ మన ఎమ్మెల్యే అదీప్ రాజు రేపు 21వ తేదీన జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా సబ్బవరం లో నిర్వహిస్తున్నామన్నారు ఈ వేడుకల సందర్భంగా సబ్బవరం లో కాలేజీ మైదానంలో వాలీబాల్ ,కబాడీ పోటీలు జరుగునని అదే రోజు సాయంత్రం డాన్స్ బేబీ డాన్స్ అను సంస్క ృత కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

అనంతరం అప్పికొండ లో సోమేశ్వర దేవస్థానం 21, 22 తేదీలలో మహా శివరాత్రి మహోత్సవ కార్యక్రమం పోస్టర్ను అనిమిరెడ్డి అజయ్ రాజు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తుంపాల అప్పారావు మండల సముద్రం ,శరగడం చిన్నప్ప నాయుడు వనం అచ్చెం న్నాయుడు, శరగడం రాము, వడ్డాది అప్పలరాజు, కోటాన కోటయ్య, బైలపూడి దేముడుబాబు , పల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# 'దిశ మహిళా రక్షణ - మీ భద్రతే మా భాద్యత' పేరిట లోగో ఆవిష్కరణ



విశాఖపట్నం : మహిళల రక్షణే తమ ప్రభుత్వ బాధ్యత అని మంత్రి ముత్తంశెట్టి అన్నారు. మంగళవారం ఆంధ్రా యూనివర్సిటి ప్లాటి నమ్ జూబ్లీ హౌస్ లో మహిళా సాధికారత అనే అంశంపై ఓ సదస్సు నిర్వహించారు. 'ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఛేంజ్ ఈజ్ ఎవైటెడ్' అనే సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా 'దిశ మహిళా రక్షణ -మీ భద్రతే మా భాద్యత' పేరిట ఓ లోగోను ముత్తంశెట్టి ఆవిష్కరించారు. కాగా, ఈ కార్యక్రమంలో ఆయ నతో పాటు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు, ఏయూ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, స్కూల్ ఎడ్యుకేషన్ వైస్ ఛైర్మన్, సంచాలకులు ఉషారాణి తదితరులు మహిళా సాధికారత అంశంపై ప్రసంగించారు.

ముఖ్య అతిథిగా హాజరైన వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ మహిళల రక్షణకు ప్రభుత్వాలు నూతన చట్టాలను తీసుకు వచ్చినట్లయితే నేరాలు తగ్గుముఖం పడతా యని అభిప్రాయపడ్డారు. న్యాయవ్యవస్థ కూడా రాజ్యాంగంలోని పలు సెక్షన్ల ప్రవేశ పెడితే మహి ళలపై దాడులను అరికట్టవచ్చునన్నారు.

**వంటింటికే పరిమితం కాకూడదు :**

పద్మ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లోనూ పురుషులకు దీటుగా పోటీపడుతున్నా రని వాసిరెడ్డి పద్మ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యా, ఉపాధి వాయు రవాణాకు అన్ని రకాల సదుపాయాలూ అమ్మ ఒడి, దిశ తదితర కార్యక్రమాల ద్వారా చట్టాలను తీసుకుని వచ్చి మహిళల రక్షణకు, సాధికారితకు పెద్దపీట వేస్తున్నారని స్పష్టం చేశారు. ముత్తంశెట్టి మాట్లాడుతూ మహిళలు సాటి మహిళలకు సహాయపడాలన్నారు. ప్రభుత్వ రంగంలో ఉపాధి అవకాశాలు తక్కువేనని, బాగా చదువుకొని ఉద్యోగాలు సంపాదించాలన్నారు. నైపుణ్యాభివృద్ధి అభివృద్ధి కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని స్పష్టం చేశారు. యువతకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. 48 గంటల్లోనే దిశ చట్టం తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి దేనని కొనియాడారు. ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలకు కొన్ని చోట్ల అన్యాయం జరుగుతోందని, ఇకపై అలాంటి వాటిని ఉపేక్షించేది లేదన్నారు. మహిళా హక్కులు తదితర విషయాలను వివరించారు. రక్షణ శాఖలో పురుషులకు ఏ విధమైన అవకాశాలు కల్పిస్తున్నారో, మహిళలకు కూడా పురుష లకు సమానంగా అవకాశాలు లభిస్తున్నా యన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సీతామహాలక్ష్మి, వైఎస్ఆర్ సీపీ మహిళా విభాగం నగర అధ్యక్షురాలు గరికిన గౌరి తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు కార్యక్రమానికి విశేష స్పందన



కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు పరిది నరేంద్ర నగర్ వార్డు సచివాలయం కార్యలయం వద్ద మంగళ ం ఉదయం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వై .ఎస్ .ఆర్ కంటివెలుగు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ మేరకు 55 సంవత్సరాలు పై బడ్డ వృద్దులు వివిద కంటిపరీక్షలు నిర్వహించు కున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వార్డు సచివాలయం కార్యదర్శులు, ఎ.ఎన్.ఎం లు లబ్దిదారులకు వైఎస్ఆర్ కంటివెలుగు మెడికల్ కార్డులు అందజేశారు. పరీక్షలు నిర్వహించు కున్న వృద్దులకు ఉచితంగా మందులు అంద జేశారు. కంటి అద్దాలు అవసరం వున్నవారికి ప్రభుత్వ వైద్యులు సూచనల మేరకు ఉచితంగా కంటి అద్దాలు అందజేయడం జరుగు తుందన్నారు. ప్రతి అవ్వ , తాతలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సధ్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో వార్డు సచివాలయం కార్యదర్శులు ఎ.ఎన్.ఎంలు బి.రాణి, సచి వాలయం మహిళా పోలీస్ స్వప్న, అడ్మిన్ శివ ప్రవీణా తదితరులు పాల్గొన్నారు.

DISTANCE EDUCATION
A.U. డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో B.A, B.Com. అడ్మిషన్లు జరుగుచున్నవి మరియు డిగ్రీ రెగ్యులర్‌లో చదివి Discontinued లేదా Fail అయిన సబ్జెక్టులను నవంబర్‌లో పూర్తి చేసుకోవచ్చు.
అడ్మిషన్లు చివరి తేది : 24-02-20
90145 48285
78423 53237

CHANGE OF NAME
I, GARAPATI PADMAVATHI
(Old Name)
W/o. Garapati Satyanarayana
Resident of D.No.50-49-1/9, Flat No.301, Paradise Apartments, Seethammadhara, 'A'Block
Visakhapatnam-530013.
GARAPATI PADMA
(New Name)
W/o. Garapati Satyanarayana
henceforth I am being called as GARAPATI PADMA
(New Name)
for all purposes.

నటీనటులు కావలెను
ఫిబ్రవరిలో షూటింగ్ జరిగే టెలిఫిల్మ్ & షార్ట్ ఫిల్మ్‌లో నటించేందుకు నూతన నటీనటులు కావలెను. ఆసక్తిగల వారు ఫోటోలతో సంప్రదించగలరు.
72889 19468

## పెద్దాపురం యంఆర్‌ఓగా బి.శ్రీదేవి



పెద్దాపురం : పెద్దాపురం కొత్త మండల రెవెన్యూ ఆఫీసర్‌గా బి.శ్రీదేవి మంగళ వారం పదవీ బాధ్యతలు స్వీక రించారు. కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ నేడు పెద్దా పురంలో బాధ్యతలు చేపట్టిన శ్రీదేవి గతంలో కూడా పెద్దా పురం ఎంఆర్ఓ కార్యా లయంలో పని చేసినట్లు తెలిపారు. 2007 నుండి నేటి వరకు రెవెన్యూ డిపార్టు మెంట్‌లో వివిధ బాధ్యతలు నిర్వహిం చినట్లు తెలిపారు. అయితే నిన్నటివరకు ఎంఆర్ఓగా వున్న పద్మావతి హఠాత్తుగా బదిలీ కావడం ఆశ్చర్యం కలిగించినదని అంటున్నారు.

## వైభవంగా నల్లమారమ్మ జాతర



అనకాపల్లి : మండలంలో పిసినికాడ పంచాయితీ పరిధిలో బిఆర్టీ కోలనీలో మంగళవారం నల్లమారమ్మ జాతర అత్యంత వైభవంగా ప్రారంభైంది. సుమారు ఆరు గ్రామాల ప్రజలు అమ్మవారి ఉత్సవాన్ని జరుపుకున్నారు. ఉదయం నుండి ఆల యాలన్నీ కిటకిటాలడాయి. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కుబడులు చెల్లించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అమర్‌నాథ్ మాజీ శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ, మళ్ల సురేంద్ర, పచ్చికూర రాము, కొణతాల శ్రీనివాసరావు తదితరులు అమ్మవారిని దర్శించుకుని తరించారు. ఈసందర్భంగా రోడ్లన్నీ విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. పెద్ద ఎత్తున సాంస్కృతి క కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. జానపద కళారూపాలను ప్రదర్శించారు. అమ్మవారి ఆలయం పూలతో అలం కరించారు. నిర్వాహకులు జాతర ఘనంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, యువకుల, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో బిఆర్టీ కోలనీ సందడిగా మారింది.



**రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ను టెన్నిస్ క్రీడాకారుడు సాకెత్ మైనేని మర్యాద పూర్వకంగా కలిశారు.సౌత్ ఏషియన్ గేమ్స్ లో రెండు గోల్డ్ మెడల్స్, ఒక సిల్వర్ మెడల్స్ ను గెలుపొందిన సాకెత్ మైనేనిని మంత్రి అభినందించారు.**

**IN THE HONOURABLE COURT OF THE IInd ADDITIONAL JUNIOR CIVIL JUDGE: VISAKHAPATNAM**
**O.S. 518/2019**
**Between:**
**State Bank of India, RACPC-II, situated at NAD Kotha Road, Visakhapatnam, represented by its Manager ...Plaintiff**
**And:**
**M. Bangaru Lakshmi**
**M. Guru Venkata Surya Praveen ...Defendants**
**Notice to Defendants**
**To**
**D1) Smt. Mokara Bangaru Lakshmi**
**D.No. 9-2-151, High School Road**
**New Gajuwaka, Visakhapatnam -530026**
**D2) Sri. Mokara Guru Venkata Surya Praveen**
**D.No. 9-2-151, High School Road**
**New Gajuwaka, Visakhapatnam -530026**
Take notice that the above named Plaintiff Bank filed the suit against both of you for recovery of **Rs.2,09,163/- (Rupees Two Lakh Nine Thousand One Hundred and Sixty Three only)** with interest and costs. The same is posted for your appearance before the captioned court on **04-03-2020 at 10.30 A.M.,** either in person or through an advocate. Failing which you will be set exparte and the matter will be decided in your absence on merits.
**Visakhapatnam**
Date:17-02-2020
**A.PRASADA RAO**
**Advocate**
**Visakhapatnam.**

## వచ్చే నెల 9,10,11 తేదీలలో తగరపువలసలో ఏర్పేడు

## శ్రీ వ్యాసాశ్రమం ఆధ్వర్యంలో 94వ శ్రీ సనాతన వేదాంత జ్ఞానసభలు



విశాఖపట్నం : ఆధ్యాత్మిక నగరంగా వెలుగొందుతున్న విశాఖలో హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా జరిగే బృహత్తర కార్య క్రమానికి వేదిక కాబోతోందని ఏర్పేడు శ్రీ వ్యాసాశ్రమం అసంగానందగిరి స్వామి తెలి పారు. ఈ సందర్భంగా విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. విశాఖలో మొట్ట మొదటిసారిగా 94వ శ్రీ సనాతన వేదాంత జ్ఞానసభలు శ్రీ వ్యాసాశ్రమ పీఠాధిపతి పరిపూర్ణానంద గిరి స్వామి ఆధ్వ ర్యంలో నిర్వహించనున్నామని తెలిపారు. వచ్చే నెల 9,10,11 తేదీలలో మూడు రోజుల పాటు తగరపువలసలో జరిగే ఈ కార్య క్రమంలో యజ్ఞం, దానం, తపస్సు తో పాటు ఆధునిక యుగంలో సనాతన ధర్మం విశిష్టతను ప్రతీ ఒక్కరు గుర్తించేలా ఈ కార్య క్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ సభలకు 10 వేల మంది ప్రజలు తరలి వచ్చేందుకు అవకాశాలు ఉన్నాయని, అదేవిధంగా ఈ సభకి ప్రసిద్ధి గాంచిన స్వామిజీలు, మాతాజీలు పాల్గొని ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తారని చెప్పారు. భక్తులు, ప్రజలు ప్రపంచ శాంతి, ఆధ్యాత్మిక చింతన కోసం సమావేశంలో పాల్గోవాలని కోరారు. విలేకర్ల సమావేశంలో కళాభారతి ఆడిటో రియం కార్యదర్శి వి.ఆర్.కె.ప్రసాద్ (రాంబాబు) పారిశ్రామికవేత్త శ్రీనివాసరెడ్డి, మాధవరావు, హిందూ పరిరక్షణ సమితి సభ్యులు సత్యనారాయణ, రాంబాబు, మణికంఠ సంస్థ ప్రతినిధి నాగరాజు, హిందూ పరిరక్షణ సమితి ప్రతినిధి షణ్ముక, భీమిలి వాసవి కన్యకాపరమేశ్వరి సంక్షేమ సంఘం కార్యదర్శి చెరుకూరి దేవుళ్ళు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కనులవిందుగా రామచంద్రమ్మతల్లి జాతర

### అమ్మవారిని దర్శించుకున్న ఎన్టీపీసీ సిజిఎమ్ దంపతులు, ప్రజాప్రతినిధులు



పరవాడ : పరవాడ మండలము వాడచీపురుపల్లి గ్రామప్రజల అరాధ్యదేవత యైన శ్రీశ్రీశ్రీ రామచంద్రమ్మ తల్లి అమ్మవారి పండుగ మంగళ వారము అంగరంఘ వైభవంగా జరిగింది.భక్తులు వేకువజామునుండే అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ప్రాంగణం అంతా భక్తులుతో కిక్కరిసి పోయింది.

ముందుగా ఎన్టీపిసి సిజి ఎమ్ సుదర్శన్ బాబు దంప తులు, స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, మాజీ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, గండిబాబ్జి, మాజీఎంపిపి మాస వరపు అప్పలనాయుడు, ప్రముఖవాపారవేత్త అన్నంరెడ్డి సత్యం (రొయ్యిలసత్యం), వైసీపీ కన్వీనర్లు బురదరాజు, బూస అప్పలరాజు, కూండ్రపు తాతాజీ తదితరులు అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామమంతా విద్యుత్ దీపాలుతో కళకళలాడాయి. అనంతరము సాయంత్రము ఏర్పాటు చేయబడిన పలు సంస్కృతి కార్యక్రమాలు ప్రజలును ఏంతగానో అకట్టు కున్నాయి.

ఈ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పరవాడ సిఐ రఘువీర్ విష్ణు,ఎస్ ఐలు గోపి, రంజిత్ అద్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో బండిముత్యాలు, దళాయి రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బొర్రా ఆశ్రమపాఠశాల ఉపాధ్యాయులు విద్యపై వినూత్న ప్రచారం



అనంతగిరి : బొర్రా ఆశ్రమపాఠశాల ప్రధానోపాధ్యాయులు కొగేశ్వరరావు ఆధ్వర్యంలో టోకురు పంచాయతీ,పులుగుడా గ్రామంలో సోమవారం రాత్రి విద్యపై అవగాహన సదస్సు నిర్వహించి గ్రామమంలో ఉపాధ్యాయులు పటాసి క ృష్ణారావు ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమంలో భాగంగా డప్పులు వాయిస్తూ జానపద గేయాలు పాడుతూవిద్య యొక్క ప్రాము ఖ్యతను వినూత్నంగా ప్రచార కార్యక్రమం చేపటీ గ్రామస్థులకు ఎంతోగానో ఆకట్టుకున్నారు.అనంతరం ప్రధానో పాధ్యాయులు కొగేశ్వరావు గ్రామస్థులనుద్దేశించి మాట్లాడుతూ చదువు యొక్క ప్రాముఖ్యత,చదువుకోవడంవలన వచ్చేలాభాలు చదువులేకపోతే వచ్చే నష్టం గూర్చి తల్లి తండ్రులను అవగాహనచేశారు. అయితే ఉపాధ్యాయుల గ్రామంలోఇంత వినూత్న కార్యక్రమం చేపట్టడానికి ఒక రాహాస్యం దాగివుంది ఆరాహాస్యం ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా వెళ్లకుండా మజ్జిలో మానివేయడం తో ఉపాధ్యాయులు వినూత్నంగా ఈ ప్రచారం చేపట్టి డ్రాప్ అవుట్స్ విద్యార్థులువారితల్లితండ్రుల మనస్సును మార్చి ఏదైనా అవగాహానం ద్వారానే సాధ్యం అనిపించారు.

ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు గిరిచైతన్య స్వచ్ఛంధసంస్థ ప్రతినిధి చంద్రరావు, సిపిఎం నాయకులు మొస్య, దేవన్న, సచివాలయ సిబ్బంది త్రిన్నాద్,టీచర్ ఎన్ మల్లేశ్వరావు వి ఆర్ ఓ, సిఆర్పీ గ్రామస్థులు పాల్గొన్నారు.

## వృద్ధులకు కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్

నాతవరం : నాతవరం కళ్యాణ మండపంలో వృద్ధులకు డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామగ్రామాన 60 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఉచిత ఆధునిక సమగ్ర కంటి వైద్య సేవలు అందిస్తుందన్నారు. కంటి పరీక్షలతో పాటు కళ్లాద్దాలు పంపిణీ, మందులు, శు క్లములకు ఉచిత శస్త్ర చకిత్సలు నిర్వహించడం జరుగు తుందన్నారు. కావున ఈ అవకాశాన్ని వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అంకంరెడ్డి జమీలు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు, నాయకులు పైల పోతురాజు, నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు కరక అప్పలరాజు, ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు, నాతవరం, గునుపూడి వైద్యులు ప్రసన్నకుమారి, రాజులనాయుడు, ఎం.సురేష్‌కుమార్, వైసిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దివీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో చిప్పాడలో వెటర్నరీ వైద్య శిబిరం



భీమునిపట్నం: భీమిలి మండలం లో చిప్పాడ లో ఉన్న దివీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో చిప్పాడలో వెటర్నరీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో అన్నవరం, చిప్పాడ, పెద నాగ మయ్య పాలెం, మూలకుద్దు నాలుగు పంచాయితీలలో నుంచి రైతులు పశువులను తీసుకొని వచ్చారు. ఈ శిభిరంను మంగళ వారం దివీస్ జనరల్ మెనేజర్ వై.ఎస్.కోటేశ్వర రావు ప్రారం భించారు. ఆర్ తాళ్లవలస వెటనరీ డాక్టర్ మహేశ్వరరావు వైద్యం చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ శిభి రంలో దివీస్ సిబ్బంది సి.ఎస్.ఆర్ ఆఫీసర్ ఈ శ్రీనాగరాజు, కె.నరసింహారావు, టి.వెంకటేశ్వరులు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజ్ఞాన్‌స్కూల్ విద్యార్థులకు వెస్టర్న్‌డాన్స్‌లో ప్రతిభ



బీమునిపట్నం: భీమిలి మండలం తిమ్మాపురం విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు ఈనెల 16న హైదరాబాద్ లో కీర్తి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నంది శివ డాన్స్ సీజన్ 2 లో విజ్ఞాన్ స్కూల్ విద్యార్థు లకు వెస్టర్న్ డాన్స్ విభాగంలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. విద్యార్థులను డాన్స్ మాస్టర్ సుదీర్ ని సంస్థ చైర్మన్ లావు రత్తయ్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ ప్రసాద్ చంద్రలు అభినందించారు.

### మహిళా క్రీడాకారిణి కందుకూరి లావణ్యకు

## ఘన సన్మానం



భీమునిపట్నం : ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి భీమిలి శాఖ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర, జాతీయ స్థాయి మహిళా క్రీడాకారిణి కందుకూరి లావణ్య ను ప్రేమిమండలి గౌరవ అధ్యక్షుడు గంటా నూకరాజు మరియు ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి వ్యవస్థా పకులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మా నించారు.ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ కందుకూరి లావణ్య జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పవర్ లిఫ్టింగ్ రజత పత కం విజేతని మరియు ఆమె భర్తకు క్రీడలు, సేవా కార్యక్రమాలు అన్నా ఎంతో ప్రీతీ అని ఎక్కడైనా దైవ సన్నిధిలోగాని, సాంఘిక సేవలో గాని పాల్గొని అక్కడకు వచ్చిన వారికి తనవంతుగా సేవలందిస్తుంటారని భార్య భర్తలు ఇద్దరూ భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతరలో గాని, అయ్యప్ప భక్తుల అన్నసమారాధనలో గాని నిర్విరామంగా భక్తులకు విశేషమైన సేవలందిస్తూ భక్తులచే మన్ననలు పొందుతారని . క్రీడారంగంలో ఉన్నతమైన పతకాలు సాధించి ప్రజల మన్ననలు పొందారని, 800 మీటర్ల రన్నింగ్ లో బంగారుపతకం, 80మీటర్ల హాడిల్స్ లో బంగారు పతకం, 400 మీటర్ల రన్నింగ్ పోటీల్లో సిల్వర్ పతకం సాదించారని . అదేవిధంగా జాతీయ స్థాయిలో హర్యానాలో జరిగిన రాడిల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయిలో కూడా తనదైన ముద్ర వేసుకున్నారని, అలాగే జిల్లాలో జరిగిన వివిధ రకాల క్రీడల్లో పాల్గొని ఎన్నో పతకాలు సంపాదించారని అన్నారు. ఇలాంటి క్రీడాకారులకు ప్రభుత్వం నుండి ప్రోత్సహం లభిస్తే ఇంకా అంతర్జాతీయ స్థాయిలో కూడా జిల్లా నుండే కాకుండా రాష్టం నుండి పాల్గొనుటకు అవకాశం ఇచ్చినట్లు ఉంటుందని, అందువలన ప్రభుత్వం వీరికి సహకరిస్తే బాగుంటుందనే ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి వ్యవస్థాపకులు కె.ఎస్. ఆర్.కృష్ణారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ

భీమునిపట్నం: భీమిలి మండలం చిప్పాడ దీవిస్ యజమాన్యం మండలం లో ఉన్న 104 ప్రభుత్వ పాటశాల విద్యార్థులకు గుర్తింపు కార్డు లను దీవిస్ డైరెక్టర్ మధుసూదనరావు అందజేసారు. మొదటిగా చిప్పాడ పంచాయతీ కొసనివానిపాలెం ఎం.పి.పి స్కూల్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో దీవిస్ సి ఎస్ ఆర్ ఆఫీసర్ ఇ. శ్రీనాగరాజు,స్కూల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రాండిక్స్ క్యాంటీన్లలో రుచి ,నాణ్యమైన ఆహారం



అచ్యుతాపురం : బ్రాండిక్స్ క్యాంటీన్లలో కార్మికులకు రుచికరమైన , నాణ్యమైన ఆహారం అందేలా చూస్తున్నామని బ్రాండిక్స్ భారత బాగస్వామి దొరస్వామి అన్నారు . మంగళవారం ఆయన బ్రాండిక్స్ పరిశ్రమలో గల క్యాంటీన్లను ఆకస్మిక తనిఖీ చేశారు . ఆహారం నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభ



నర్సీపట్నం: ఈ నెల 14,15 తేదీల్లో అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన టెక్నికల్ ఫెస్టివల్ కార్యక్రమంలో నర్సీపట్నం గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నమూనాకు ప్రథమ బహుమతి లభించిందని ప్రిన్సిపాల్ సాల్మన్‌రాజు తెలిపారు. ఒకేషనల్ ట్రైనింగ్ అయిన పి.శివమణి, ఎన్.రాజీవ్ పిల్లలకు బోధన తర్ఫీదు ఇచ్చారు. అందులో చివరి రోజున ఈవినింగ్ ప్రోగ్రాం నిర్వహించి ప్రత్యేక అతిధులైన రాష్ట్ర ఎడ్యుకేషనల్ కౌన్సిల్ చేతుల మీదుగా పాఠశాలకు ప్రథమ బహుమతిగా సెలక్టు చేసి రూ.2వేల బహుమతిగా అందుకున్నారన్నారు.

# దిశ చట్టంపై అవగాహన ఉండాలి



నర్సీపట్నం: దిశ చట్టంపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని నర్సీపట్నం టౌన్ ఎస్సై శకుంతల అన్నారు. మంగళవారం నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దిశ చట్టంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పోలీసు వ్యవస్థ నిరంతరం పని చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం దిశ చట్టాన్ని రూపొందించిందన్నారు. దీనిపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఆపదలో ఉన్నప్పుడు 100కు డయల్ చేయాలని సూచించారు. ఐసిడిఎస్ సిడిపిఒ జివి.రమణి మాట్లాడుతూ బాలికలు శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందాలంటే మంచి పోషకాహారం తీసుకోవాలన్నారు.

వైయస్సార్ కిశోరి వికాసం 3 కార్యక్రమం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రావు, అధ్యాపకులు, ఐసిడిఎస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్యదేవుడ్ని దర్శించుకున్న ప్రముఖులు

**- సత్యదేవుడ్ని దర్శించిన**

**- స్త్రీ,శిశు,వృద్ధులు,అంగవికలుల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ వి.కళావతి.**

**- ఎమ్మెల్సీ సునీత**

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని స్త్రీ,శిశు,వృద్ధులు,అంగవికలుల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ వి.కళావతి మరియు ఎమ్మెల్సీ సునీత శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ



మర్యాదలతో ఆలయ ఏఈవో ప్రసాద్ ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేయగా ఏఈవో ప్రసాద్ శ్రీ స్వామివారి ప్రసాద మును,స్వామివారి శేష వస్త్రమును అందజేశారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సత్యనారాయణ,టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి.లక్ష్మీనారాయణ,ఆర్సై భాస్కర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహావైకుంఠనారాయణ యాగం నిర్వహణకు విరివిగా విరాళములు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రీ స్వామివారి దేవస్థానం నందు 11.03.2020 నుండి 19.3.2020 వరకు జరగనున్న చతుర్వేద హవనసహిత పంచాయతన పూర్వక త్రిపాద్విభూతి మహావైకుంఠనారాయణ యాగం నకు ది 17.02.2020 వరకు విరాళములు ఇచ్చిన దాతల వివరములు యాగశాల మరియు యజ కుండములు నిర్మాణం నిమిత్తము సామర్లకోట గ్రామానికి చెందిన యార్లగడ్డ.వీర్రాజు రూ.2,00,000/- విరాళం.యాగ నిర్వహణలో అవసరమగు 300 కేజీల నెయ్యి (సుమారు దీని విలువ రూ.1,58,000/-) విశాఖపట్నం కు చెందిన విశాఖ డెయిరీ వారు ఇచ్చారు.

ఇత్తడి పాత్రలు, కళశలు మరియు పూర్ణహుతి హారతులు తదితర కార్యక్రమాలకు విశాఖపట్నంకు చెందిన బి.శ్రీనివాస్ రు.1,00,000/- విరాళం,దీక్ష వస్త్రములు (సుమారు 100 మంది ఋత్వికులకు)ఇతర వస్త్రములకు సికింద్రాబాద్ కు చెందిన యస్.రాముడు రూ.1,00,000/- విరాళం.9 రోజులు యజ్ఞ వాటికలో వినియోగించు వివిధ సమ్మిదలు 6 టన్నులు ను ఏలూరు రేంజ్ కు చెందిన ఫారెస్ట్ అధికారులు ఇచ్చారు.

అదేవిధంగా యాగ నిర్వహణకు టిక్కెట్లు విక్రయము ద్వారా (రు.1,116/-5,116/-) వచ్చిన సొమ్ము రూ.3,24,344/- వచ్చాయని దేవస్థానం అధికారులు తెలియజేసారు.

# నాట్య మయూరాలు - శ్రీ శారదా విద్యాలయం చిన్నారులు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్ధానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న శ్రీ శారదా విద్యాలయంలో చదువుచున్న విద్యార్థులు యు.వైష్ణవి(ఐదవ తరగతి),ఎం.వెంకట వాగ్మిని(ఏడవ తరగతి) ఇటీవల కీర్తి అకాడమీ హైదరాబాదు వారు హైదరాబాదులో నిర్వహించిన నంది శివ డాన్స్ ఫెస్టివల్-2020 నందు కూచిపూడి మరియు భరత నాట్యం విభాగంలో వీరికి నృత్య కళా నంది పురస్కారములు వరించాయి.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ కె.కృష్ణ వర్మ,ప్రిన్సిపల్ బోనగిరి.శ్రీనివాస్ నంది పురస్కారములు అందుకున్న చిన్నారులు వైష్ణవి,వెంకట వాగ్మి లను అభినందించారు.ఈ కార్యక్రమంలో పిఇటి సురేష్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అడ్మిన్ ఎస్పీగా కుమార్ -పదోన్నతిపై నియామకం



కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా అడ్మిన్ ఎస్పీగా కరణం కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కాకినాడ డివిజన్ ఎస్డీపివో (డిఎస్పీ)గా సంవత్సరకాలంగా పనిచేస్తున్న కుమార్ పదోన్నతి కొరకు వేచిచూస్తున్నారు. సౌమ్యుడుగా ప్రతీతి పొందిన డిఎస్పీ కుమార్ విధినిర్వహణలో, నేర పరిశోధనలో ఎన్నో విజయాలు సాధించారు.బాధితులకు సత్వర న్యాయం చేయడానికి నిరంతరం అందుబాటులో ఉంటారని పేరు తెచ్చుకున్నారు. జిల్లా అడ్మిన్ ఎస్పీగా నియమితులైన కుమార్ ఒకటి రెండు రోజులలో బాధ్యతలు స్వీకరిస్తారని సమాచారం.

# ఆదరణ పరికరాలు అందుచేత



గొలుగొండ: మంగళవారం గొలుగొండ ఎంపిడిఓ కార్యాలయంలో ఆదరణ పథకం ద్వారా లబ్ధిదారులకు పరికరాలను వైసిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల బుల్లి ప్రసాద్, మండల పరిషత్ పరిపాలనాధికారి మిడతాన రామచంద్రనాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదరణ ద్వారా రజకులు, నాయీ బ్రాహ్మణుల లబ్ధిదారులకు 9 యూనిట్లు మంజూరు అయ్యాయన్నారు.

ఈ పరికరాలను లబ్ధిదారులు సక్రమంగా వినియోగించి ఆర్థికంగా స్థిరపడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో భారత సత్తా చాటిన బొమ్మూరు క్రీడాకారులు

**- అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలలో బొమ్మూరు ది షావెలింగ్ డ్రాగన్ టైగర్స్ క్రీడాకారులు సత్తా**



రాజమండ్రి: తూ.గో.జిల్లా ఇటీవల న్యూ ఢిల్లీలో ఫిబ్రవరి 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు తలకటోర ఇండోర్ స్టేడియంలో వరల్డ్ అసోసియేషన్ కిక్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్ నిర్వహించిన పోటీలలో బొమ్మూరు షావెలింగ్ డ్రాగన్ టైగర్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మార్షల్ అర్ట్ అకాడమీ సంస్థకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.వీరిలో పురుషుల విభాగంలో కె.కార్తికేయ అండర్ 12,-42 కేజీల విభాగంలో బంగారు పథకం,కె.కేసవ గంగాధర్ -32 కేజీల విభాగంలో కాంస్య పథకం,టి.మనోజ్ ఆనంద్ అండర్ 20,-91కేజీల సీనియర్ విభాగంలో వెండి పథకం,వి.దినకర్ బాబు అండర్ 22,+91కేజీల విభాగంలో కాంస్య పథకం,జి.రమేష్ గౌడ్ అండర్ 35,+85 కేజీల విభాగంలో బంగారు పథకాలు సాధించారు.అదేవిధంగా వరల్డ్ అసోసియేషన్ కిక్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ అంతర్జాతీయ రింగ్ రిఫరీ మరియు జడ్జీలు గా సీనియర్ కోచ్ లు ఎం.గణేష్,వట్టవగలు.సంతోష్,ఎన్.గిరి వెంకటరమణ ఎంపికయ్యారు.వీరిని గ్రాండ్ మాష్టార్ అండ్ పౌండర్ బి.సామ్యూల్ రాజును ప్రముఖ సీనియర్ న్యాయవాది ప్రెసిడెంట్ అయిన గొందేశి.శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# ముగిసిన నెహ్రూ యువ కేంద్ర బ్లాక్‌లెవెల్ వాలీబాల్ పోటీలు




కాకినాడ : భారత ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్ర కాకినాడ శాఖ సహకారంతో మదర్ ఇండియా ఇంటర్ నేషనల్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా ఉప్పాడ కొత్తపల్లిలో వాలీబాల్ టోర్నమెంటును (బ్లాక్ లెవెల్) స్థాయిలో పోటీలు నిర్వహించారు.

ఉప్పాడ కొత్పల్లి కె ఎస్ఈజెడ్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈనెల 14నుండి 16 వరకు బ్లాక్ లెవెల్ స్థాయిలో వాలీబాల్ పోటీలు నిర్వహించి నట్లు మదర్ ఇండియా ఇంటర్ నేషనల్ సంస్థ అధ్యక్షుడు పిల్లి తిరుపతి రావు తెలిపారు.ఈవాలీబాల్ పోటీలు నెహ్రూయువ కేంద్ర కాకినాడ శాఖ ఆర్థిక సహాయంతో నిర్వహించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమం ముగింపు సభకు ముఖ్యఅతిధిగా నెహ్రూ యువ కేంద్ర యూత్ కో-ఆర్డినేటర్ ఎస్.కీర్తన మాట్లాడుతూ యువతను వారిలో ఉన్న ప్రతిభను గ్రామీణ ప్రాంతాలలో వెలికి తీసేందుకు క్రీడలు దోహదపడతాయని కేంద్ర ప్రభుత్వం వారు యువత కోసం ఎన్నో కార్యక్రమాలు రూపొందించారన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా డా.మానికి రెడ్డి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ తాను గతంలో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్‌లో జిల్లా యూత్ అడ్వైజరీ మెంబర్‌గా పనిచేసానని ఆసమయంలో సంస్థ తరుపున యువతను ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం ప్రస్తుత కో-ఆర్డినేటర్ ఎస్.కీర్తన చాలా చురుకుగా ప్రతి కార్యక్రమంను చక్కగా ప్లానింగ్ చేస్తూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మరొక ఆత్మీయ అతిధి ప్రముఖ సివిల్ ఇంజనీర్ గట్టి చిన సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ యువతకు క్రీడల వలన శారీరకంగా,మానసికంగా మంచి ఆరోగ్యమేకాక వారిలో ఉన్న ప్రతిభ వెలుగులోనికి వస్తుందని ఆన్నారు. ఈకార్యక్రమంలో మాదిరెడ్డి దొరబాబు,పులగల రాజు, తొమ్మండ్రు ముఖేష్ కుమార్ ,కటారి సోమన్న, మాతా కుమార్, టి. అనీల్ కుమార్ , పెనుమళ్ళ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఆదిత్యలో”జల సంరక్షణ-జల హక్కులు,బాధ్యతలు”అనే అంశం పై సదస్సు




గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య విద్యాప్రాంగణంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరం వారి సౌజన్యంతో ఈనెల 20న ఉదయం 9-30గంటలకు గోదావరి జలయాత్రలో భాగంగా జల సంరక్షణ-జల హక్కులు,భాద్యతలు అనే అంశంపై విద్యార్థులను అవగాహన పర్చడానికి రామన్ మెగసెసే అవార్డు గ్రహీత వాటర్ మెన్ ఆఫ్ ఇండియా,నదుల అనుసంధాన కర్త డా.రాజేంద్రసింగ్ ముఖ్య అతిధులుగా విచ్చేయుచున్నారని ఆదిత్య విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసారు. గోదావరి జన్మస్థానం నుండి గోదావరిప్రవహిస్తున్న పరివాహక ప్రాంతమంతా నీటి సంరక్షణ యొక్క ఆవశ్యకత నీటిని పొదుపు అంశాల గురించి అవగాహన కలిగించడానికి డా.రాజేంద్రసింగ్ ఒక మహా యజ్ఞంలా చేపట్టిన “గోదావరి జలయాత్ర”కార్యక్రమంలో భాగంగా ఆదిత్యను సందర్శించి ఇక్కడ విద్యార్థులతో సదస్సులో పాల్గొనడం ఆనందదాయకమని గోదావరి జలయాత్ర ప్రతినిధులు విచ్చేయనున్న ఈకార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని సతీష్ రెడ్డి కోరారు.

### బొల్లినేని హాస్పిటల్ వైద్యులు ఆధ్వర్యంలో..

# ఉపాధ్యాయులకు ఉచిత వైద్య శిబిరం



కాట్రేనికోన : కాట్రేనికోన మండలం లో మండల వనరుల కేంద్రంనందు ఉపాధ్యాయులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖాధికారి సిహెచ్ వి వి సత్యప్రసాద్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బొల్లి బొల్లినేని హాస్పిటల్ వైద్యులు సేవలు అందించారు. ప్రతీ వ్యక్తి పౌష్టికాహారం తీసుకోవడం మరియు వ్యాయామం చేయడం వల్ల అందరూ సంపూర్ణ ఆరోగ్యం గా ఉండవచ్చని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బొల్లి బొల్లినేని హాస్పిటల్ వైద్యులు కార్డియాలజిస్ట్ సుమన్, కాశి, క్రాంతి 120 మంది ఉపాధ్యాయులకు వైద్య సేవలు అందించారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి పై టెస్టు ల నిమిత్తం బొల్లినేని హాస్పిటల్ కు రిఫర్ చేసినట్లు మండల విద్యాశాఖాధికారి సిహెచ్ వి వి సత్యప్రసాద్ తెలిపారు.

## జివిఎంసి యుఎన్‌డిపి ప్రాజెక్టు ఆధ్వర్యంలో

# విపత్తుల నియంత్రణపై వర్క్‌షాపు నిర్వహణ

విశాఖపట్నం: విశాఖ నగర ప్రాంతాలలో సంభవించే విపత్తులను ఎదుర్కోనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జివిఎంసి, యుఎన్‌డిపి ఆధ్వర్యంలో విపత్తుల నిర్వహణ, నగరాభివృద్ధిపై ప్రాజెక్టు ఏర్పాటు చేయడమైనది. ఈ ప్రాజెక్టులో భాగంగా జివిఎంసి పరిధిలో సంభవించే ఎటువంటి విపత్తులను అయిన ఎదుర్కోని తిరిగి సాధారణ జీవనానికి ప్రజలు అలవాటు బడటానికి గాను వివిధ ప్రాంతాలలో సర్వే చేపట్టి ప్రణాళికలను తయారుచేసి వాటిని అమలు పరచుటకు ఐఎన్‌ఆర్‌ఎమ్ ఆనే సంస్థకు బాధ్యతలు అప్పగించారు.

సదరు సంస్థ ప్రతినిధులు జివిఎంసి పరిధిలో సర్వే జరిపి ఆ వివరములను ప్రముఖ వ్యక్తులు మరియు సంస్థలతో చర్చించి తుది నివేదిక తయారు చేయు నిమిత్తం జివిఎంసి ప్రదాన కార్యాలయ సమావేశ మందిరంలో వర్క్‌షాపు నిర్వహించడమైనది.

ఈ వర్కు షాపులో ఐఎన్‌ఆర్‌ఎమ్ సంస్థ ప్రతినిధులు వర్క్‌షాపులో పాల్గోన్న ప్రముఖ వ్యక్తులు, సంస్థలకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్వే వివరములు అందించారు. వర్క్‌షాపులో వచ్చిన



వివిధ సలహాలను కూడా వారు స్వీకరించారు. వీటిని తుది సర్వే జాబితాలో పొందుపరుస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

ఈ కార్యక్రమములో ఐఎన్‌ఆర్‌ఎమ్ ప్రతినిధులు శ్రద్ధ, పూజ, ధృబక్, యుఎన్‌డిపి సిటీ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ శ్రీనివాసరాజమణి, జివిఎంసి అదనపు కమిషనర్లు ఆర్.సోమన్నారాయణ, డా.వి.సన్యాసిరావు, ప్రధానవైద్యాధికారి డా.కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, ఆసిస్టెంటు మెడికల్ ఆఫీసర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఎయు ప్రొఫెసర్లు బాల ప్రసాద్ (ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్), మునిరెడ్డి( కోస్టల్ ఇంజనీరింగ్), సునీత (మెట్రోలాజికల్ ఇంజనీరింగ్) తుఫాను హెచ్చరికల కేంద్రం డైరక్టరు డా.విజయ భాస్కర్ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా యోగ సిద్ధాంజనేయ స్వామికి పూజలు

విశాఖపట్నం: ఎన్.హెచ్.5 దరి సూర్యానగర్‌లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి ఆలయంలో మాఘ బహుళ దశమి సందర్భంగా శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకం, స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు దంపతులు పాల్గొని శ్రీ స్వామివారికి తమలపాకుల అర్చన, సింధూర అభిషేకం, అష్టోత్తరం, ప్రత్యేక పూజలను మరియు దూప, దీప, నైవేద్యం, నీరాజన మంత్రపుష్పములను శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో ఆలయ అర్చకులు ఎ. శ్రీకాంతాచార్యులు స్వామి వారికి సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు సామూహికంగా సుందరాకాండ పారాయణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామివారిని దర్శించుకొన్నారు. విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, పరిసర ప్రాంతవాసులు పాల్గొన్నారు.



# పధకాలు నేరుగా ప్రజలకు చేరాలి

అన్నవరం /కాకినాడ: రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు,విభిన్నప్రతిభా వంతుల సంక్షేమానికి అమలు చేస్తున్న పధకాల ఫలాలు నేరుగా వారికి చేరడానికి చర్యలు చేపడతామని మహిళా, శిశు, విభిన్నప్రతిభా వంతులు, వయోవృద్ధుల సంక్షేమ కమిటీ ఛైర్మన్, పాలకొండ శాసన సభ్యులు వి.కళావతి తెలిపారు. మంగళవారం ఉదయం కమిటీ ఛైర్మన్ వి.కళావతి, సభ్యులు పి.సునీత(ఎం.ఎల్.సి.) అన్నవరం వీరవెంకట సత్యన్నారాయణ స్వామి వారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదమంత్రాల నడుమ స్వాగతం పలికి , స్వామి వారికి పూజలు నిర్వహించి , ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ కళావతి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకాలకు సంబంధించి 13 జిల్లాల్లో పూర్తిగా పర్యటించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. మహిళలకు ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 50 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారని ఆమె తెలిపారు. అలాగే వయోవృద్ధులు విభిన్నప్రతిభావంతుల సంక్షేమానికి మెరుగుగా సంక్షేమ పధకాలు అమలయ్యే విధంగా చర్యలు చేపడతామని కమిటీ ఛైర్మన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలు , బాలింతలు, శిశువుల సంక్షేమానికి అందిస్తున్న పౌష్టికాహారాన్ని వారికి చేరేలా చర్యలు చేపడతామన్నారు. సత్యదేవుని సన్నిధిలో వివాహాలు జరిపించుకునే నూతన వధూవరుల కొరకు వివాహ రిజిస్ట్రేషన్ నిమిత్తం నిర్దేశించిన నియమ నిబంధనలు అడిగి తెల్సుకుని, వాటి ప్రకారం సక్రమంగా నిర్వహించాలని ఛైర్మన్ ఆదేశించారు. అనంతరం కమిటీ అన్నవరం నుండి బయలుదేరి అనపర్తి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ

ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.సుఖజీవన్ బాబు, సిడిపిఓలు బి.విజయశ్రీ, ఊర్మిళ, నాగలక్ష్మి, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి వి.కామరాజు, దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ జి.సత్యన్నారాయణ, పిఆర్ఓకె.కొండలరావు,వి.జగన్నాధం, తదితరులు పాల్గొన్నారు.



మహాశివరాత్రి వత్సవాలు సందర్భంగా పూర్ణ మార్కెట్ వద్ద ఉన్న శ్రీ శ్రీ శ్రీ.దుర్గలమ్మ అమ్మవారి కి ఈ రోజు గాజుల అలంకరణ తో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు,

## జివిఎంసి బాల్యం ప్రాజెక్టు అభివృద్ధికి సి.ఎస్.ఆర్ క్రింద రూ.38.53 లక్షల రూపాయలు అందజేసిన ఆంధ్రా పెట్రో కెమికల్స్ లిమిటెడ్

విశాఖపట్నం: జివిఎంసి లో బాలల ఆరోగ్యం, విద్యా, వికాసం కొరకు నడుపుచున్న బాల్యం ప్రాజెక్టు అభివృద్ధికి గాను చేయూత అందించవలసినదిగా వివిధ పరిశ్రమల యాజమాన్యలకు జివిఎంసి కమిషనర్‌గారు ఇచ్చిన పిలుపు మేరకు ఆంధ్రా పెట్రో కెమికల్స్ లిమిటెడ్ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్) క్రింద బాల్యం కేంద్రాలలో ఫర్నిచర్ మరియు టాయిలెట్స్ ఏర్పాట్లు నిమిత్తం రూ.38,53,700/- లు మంజూరు చేయగా, కంపెనీ ప్రెసిడెంట్ కె.నరసప్పగారు, జివిఎంసి బాల్యం అధికారి రత్నకుమార్‌గారికి చెక్‌ను అందజేశారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద నిధులు మంజూరు చేసినందుకు కమిషనర్ డా.జి.సృజన ఆంధ్రా పెట్రో కెమికల్స్ లిమిటెడ్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో సంస్థ ప్రెసిడెంట్ గారితో పాటు జనరల్‌మేనేజర్ (హెచ్.ఆర్) పి.ఎస్.ఎన్.మూర్తి గారు పాల్గోన్నారు.

## అసైన్డ్ భూములను వెనక్కి తీసుకోవడాన్ని నిరసిస్తూ ధర్నా



కాకినాడ: ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటున్న అసైన్డ్ భూమిని ప్రభుత్వం పేద ప్రజలకు ఇవ్వడానికి తమ భూములను వెనక్కి తీసుకోవడాన్ని నిరసిస్తూ సామర్లకోట మండలంలోని అచ్చంపేట,గొంచాల, బ్రహ్మ నందపురం గ్రామాలకు చెందిన ప్రజలు ఇంద్రపాలెం అంబేద్కర్ విగ్రహం నుండి శాంతియుత ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ 1963వ సంవత్సరంలో ఎస్సీ,ఎస్టీ ,బిసి,ఓసీ మైనార్టీలకు చెందిన పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన తమకు పనసపాడు గ్రామానికి సంబంధించిన కొత్త చెరువులో ఒక్కొక్కరికి 30 సెంట్లు అసైన్డ్ భూమిని ఇచ్చారని,దానిలో తాము పంటలు పండించుకుంటున్నారని తెలిపారు.అయితే తమకిచ్చిన 54 ఎకరాల అసైన్డ్ భూమిని ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమానికి ఇళ్ల స్థలాలకు ఇమ్మని సామర్లకోట మండలం తహసిల్దార్ అచ్చంపేట, పనసపాడు గ్రామాలకు చెందిన విఆర్వోలు ద్వారా తమకు ఫోన్ చేసి స్థలాలు వెనక్కి ఇవ్వాలని బెదిరిస్తున్నారని ఆరోపించారు.తాము సాగుచేసుకుంటున్న భూమిని వెనక్కు ఇచ్చే ప్రసక్తి లేదని అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధమని తెలుపుతూపేద ప్రజలకు ఇచ్చేందుకు గొంచాల,అచ్చంపేట,పనస పాడు గ్రామాలలో పోరంబోకు భూములు చాలా ఉన్నాయని వాటిని సర్వే చేయించి ఇళ్ల స్థలాలు కేటాయించి వలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో చోడిశెట్టి చినజోగా రావు, సలాది సత్తిబాబు,మోర్తా నాగేశ్వరావు, సవరం యేసు, ఈరుగుల బాల కృష్ణ, రాయుడు వెంకట్రావు, పోలారపు అబ్బు,సామన కొండబాబు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేంద్రియానం నయనం ప్రధానం



పూర్ణ మార్కెట్ : రాష్ట్ర వ్యాప్తముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించబడ్డ వైస్సార్ కంటివెలుగు కార్యక్రమం మూడవ దశను 60సంవత్సరాలు దాటిన అవ్వ తాతలకు దక్షిణ నియోజకవర్గం, 26వ వార్డు, ప్రసాద్ గార్డెన్స్, గణేష్ పాఠశాలనందు ప్రారంభించిన తదుపరి ముఖ్య అతిధి ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న మాటలను నిజం చేసే దిశగా ్యాతీ. వైస్సార్ కంటి వెలుగు పథకం మూడవ దశను ఈరోజు 60సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క అవ్వ తాతలకు ఆధునిక కంటి వైద్య సేవలు ఉచితంగా అందించే మహత్తర పథకాన్ని ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టి సుమారుగా 56 లక్షల పైచిలుకు అవ్వా తాతలకు ఉచితంగా కంటివైద్య సేవలు, అద్దాలు, మందుల పంపిణీ మరియు శస్త్ర చికిత్సలు చెయ్యడం చాలా గొప్ప విషయం. అలాగే పాదయాత్ర సందర్భంగా గౌ.ముఖ్యమంత్రి గారూ ఇచ్చిన నవరత్నాలు హామీ అమలు - అమ్మఒడి పథకం ద్వారా పిల్లలను బడికి పంపే తల్లికి సంవత్సరానికి =ం 15000/-, ఆటోడ్రైవర్లు, మ్యాక్సీక్యాబ్ డ్రైవర్లుకు 10,000/-, మత్స్యకారులకు 10,000/-, జగన్నన్న విద్య దీవెన ద్వారా పాలిటెక్నిక్ చదివే విద్యార్థులకు సంవత్సరానికి =ం 20,000, నేతన్నలకు 24,000/- అర్హులైన లబ్దిదారులందరికి పెన్షన్ మార్చి 1వ తారీఖున తప్పక అందజేయడం జరుగుతుంది. వచ్చే ఉగాదినాటికి రాష్ట్ర వ్యాప్తంగా అందరికి ఇల్లు పథకం ద్వారా 25 లక్షల ఇళ్ల పట్టాలు అందజేసే బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విశాఖనగరంలో సుమారుగా 1,27,000 మందికి అత్యధికముగా దక్షిణ నియోజకవర్గం లబ్దిదారులకు సకల సదుపాయాలతో ఇల్లు లేదా ఇళ్ల స్థలాల పంపిణీ చెయ్యడం జరుగుతుంది.

ఇందుకొరకు విఎంఆర్‌డిఏ ద్వారా సుమారుగా రూ 150 కోట్లతో ల్యాండ్ పూలింగ్ స్థలాలలో మౌలిక వసతుల కల్పనకు సంబందించిన పనులను చేపడుతున్నాము. ఇలాంటి ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలను యువనేత ముఖ్యమంత్రి అమలు చేస్తుంటే ప్రతిపక్ష నాయకుడు బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారు. అటువంటి మన నేతపై నోరు జారే వారిని ఉపేక్షించవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి శాస్త్రి , జోనల్ కమీషనర్ వెంకటేశ్వరరావు , ్హ=జూ వార్డు అధ్యక్షుడు అలుపన కరుణాకరరెడ్డి, గాయత్రి శ్రీనివాస్, కంటుముంచు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## స్కేటర్లకు మంత్రి అవంతి శ్రీనివాస రావు అభినందనలు



సాగర్ నగర్ : హరిత రిసార్ట్స లో జరిగిన స్టేట్ లెవెల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువజన సర్వీసుల శాఖ రివ్యూ మీటింగ్ లో భాగంగా స్కేటింగ్ చాంపియన్స్ ప్రియం టేటెడ్ మరియు ఆకుల సాయి సమీత ను అభినందించిన గౌరవ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, క్రీడా శాఖ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు(అవంతి) నేషనల్ చైల్డ్ అవార్డ్ అందుకున్న స్కేటింగ్ సోదరులు పలు జాతీయ, అంతర్జాతీయ స్కేటింగ్ పోటీల్లో పలు గొప్ప మేడల్స్ సాదించారు.. అంతే కాకుండా ఆసియన్ మేడలిస్ట్, చైనా ఒలింపిక్ చాంపియన్ షిప్ లో అర్హత పొంది యున్నారు. ఇటీవల మంత్రిగారు ప్రియమ్ కు రూ.2,15,000 లు చెక్కును మరియు ఆకుల సాయి సమీత కు రూ.1,00,000 లు చెక్కును మంత్రి అందజేశారు..

## కోహ్లికి ఖాతాలోకి మరో రికార్డు!



న్యూఢిల్లీ: భారత క్రికెట్ జట్టు సారథిగా.. బ్యాట్స్‌మెన్‌గా కెరీర్‌లో దూసుకుపోతున్న విరాట్ కోహ్లి ఖాతాలో మరో అత్యంత అరుదైన ఘనత చేరింది. బ్యాట్‌తో పరుగుల రికార్డులు స ృష్టిస్తున్న కోహ్లికి వీరాభిమానులెం తక్కువ లేరని మరోసారి రుజువైంది. బ్యాట్‌తో మైదానంలో అడుగు పెడితే చాలు స్టేడియం అంతా కోహ్లి పేరుతో మారుమ్రోగాల్సిందే. ఇలా ఎంతోమంది అభిమానులను సంపాదించిన కోహ్లికి మైధానంలోనే కాకుండా సోషల్ మీడియాలోనూ కోట్లల్లో అభిమానులు ఉన్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధిక మంది ఫాలోవర్స్‌ను సంపాదించి తొలి భారతీయుడిగా నిలిచాడు. టాప్ బాలీవుడ్ సెలబ్రెటీలను వెనక్కు నెట్టి అత్యధికంగా 5 కోట్ల మంది ఫాలోవర్స్‌తో ముందంజలో ఉన్నాడు. దీంతో ఆయన తన అభిమానులకు ధన్యవాదాలు తెలుపుతూ ఓ వీడియోను పోస్టు చేశాడు. ఈ వీడియోలో 'హాయ్ గాయ్స్.. మీ అందరికి ధన్యవాదాలు, మనం ఇప్పుడు ఇన్‌స్టాలో 50 మిలియన్ మైలు రాయిని సాధించాం. ఇదంతా మీ ప్రేమ, మద్దతునే సాధ్యమైంది.. మీ అభిమానానికి ధన్యవాదాలు' అంటూ కోహ్లి షేర్ చేసిన ఈ వీడియో ఆయన అభిమానులను, నెటిజన్లను తెగ ఆకట్టుకుంటొంది.



**దక్షిణ నియోజకవర్గం స్థానిక 26 వ వార్డు లో పలు అభివృద్ధి ఈ కార్యక్రమానికి భూమి పూజ చేయిస్తున్న వి.ఎం.ఆర్ .డి. ఎ. ద్రోణంరాజు శ్రీనివాస్, ఈ వార్డులో సుమారు 56 లక్షల 80 వేల రూపాయలతో ఏబీఎన్ కాలేజ్ టౌన్ పంజా జంక్షన్ వద్ద భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో వార్డు ఎక్స్ కార్పొరేటర్ కొప్పుల వెంకట్ రావు గారు వార్డు అధ్యక్షులు మాసిపోగు. రాజు, గుడివాడ శ్రీనివాస్, మరియు వార్డు వైసిపి కార్యకర్తలు, నాయకులు, మహిళలు, పాల్గొన్నారు.**

### సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన జయసుధ

## కుమారుని వివాహానికి ఆహ్వానం

తాడేపల్లి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, సినీ నటి జయసుధ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. తన కుమారుని వివాహానికి హాజరు కావాల్సిందిగా కోరారు. వివాహ ఆహ్వాన పత్రికను సీఎం వైఎస్ జగన్‌కు అందించారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జయసుధ సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహించిన సంగతి తెలిసిందే.

# ఏపీలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల

అమరావతి: 2020 మార్చి 23 నుంచి ఏప్రిల్ 8 వరకు టెన్త్ పరీక్షలు షెడ్యూల్ విడుదల చేసిన విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరక పరీక్షలు

**పరీక్షల షెడ్యూల్....**

మార్చి 23 : ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్ 1, మార్చి 24 : ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్ 2, మార్చి 26 : సెంకండ్ లాంగ్వేజ్, మార్చి 27 : ఇంగ్లీష్ పేపర్ 1, మార్చి 28 : ఇంగ్లీష్ పేపర్ 2, మార్చి 30 : గణితం పేపర్ 1, మార్చి 31 : గణితం పేపర్ 2, ఏప్రిల్ 01 : సైన్స్ పేపర్ 1, ఏప్రిల్ 03 : జనరల్ సైన్స్ పేపర్ 2, ఏప్రిల్ 04 : సోషల్ స్టడీస్ పేపర్ 1, ఏప్రిల్ 06 : సోషల్ స్టడీస్ పేపర్ 2, ఏప్రిల్ 07 : శాన్‌స్క్రిట్, అరబిక్, పెర్షియన్ సబ్జెక్ట్, ఏప్రిల్ 8 : ఒకేషనల్ పరీక్షలు

# ఐదేళ్లలో టీడీపీ ప్రభుత్వం హయాంలో కనిపించని అభివృద్ధి

- టీడీపీ నాయకులు త్వరలో చేపట్టనున్న జన చైతన్య యాత్రలో వారిని నిలదీయండి
- ఉత్తరనియోజకవర్గం లో ప్రజల ఓట్లతో గెలిచినా ఎమ్మెల్యే ఎక్కడ? - ముఖ్యమంత్రి జగన్ పాద యాత్రలో ఇచ్చిన హామీలు నెలవేర్చడంలో ముందుంటాం
- మూడవ విడత వైఎసార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి అవంతి శ్రీనివాశరావు





విశాఖపట్నం : గడిచిన ఐదేళ్లలో టీడీపి ప్రభుత్వం హాయంలో ఆంధ్రప్రదేశ్ లో ఎటువంటి అబివృద్ధి లేదని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి అవంతి శ్రీనివాశరావు అన్నారు. ఈ మేరకు కంచరపాలెం ఎ.ఎస్.ఆర్నగర్ వద్ద గ్రామ సచివాలయం కార్యలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూడవ విడత వైఎసార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ ముఖ్యమంత్రి పాద యాత్రలో ఇచ్చిన హామీలు నెలవేర్చడంలో ముందుంటారని అందులో బాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయన నిర్వహించిన పాద యాత్రలో ఇచ్చిన హామీలను కేవలం ఎనిమిది నెలలో హమీలను అమలు చేసి చూపిస్తున్నారని అన్నారు. వైఎసార్ కంటి వెలుగులో భాగంగా రెండు విడతల్లో జిల్లా మొత్తంలో నాలుగు లక్షల మంది స్కూల్ పిల్లలకి కంటి వైద్య పరిక్షలు నిర్వహించటం జరిగిందన్నారు . అలాగే లక్ష అరవై వేల మందికి వైఎసార్ కంటి వెలుగు వెలుగు కార్యక్రమంలో బాగంగా కంటి వైద్య పరిక్షలు నిర్వహించటం జరిగిందన్నారు. 3వ విడతలో భాగంగా 60 సంవత్సరాలు దాటిన అవ్వ, తాతలకు కంటి పరిక్షలు చేయడం జరుగుతుంది అని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న వైసీపి ఉత్తరనియోజక సమన్వయ కర్త కెకె.రాజు మాట్లడుతూ రాష్ట్ర లో వైసీపి ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక టీడీపి నాయ కులు పనికి రాని ఎత్తుగడలు వేస్తున్నారని దుయ్యబట్టారు. 2019 ఎన్నికలలో స్వల్ప ఓట్ల తేడాతో గెలుపొందిన టీడీపి ఉత్తరనియోజక వర్గం ఎమ్మెల్యే గంటా ఎనిమిది నెలలు కనుమరుగై కొత్తగా టీడీపి లోకి వలసలు పెరుగుతాయని చెప్పడం వింతగా ఉందన్నారు. బీజేపీకి చెందిన నలుగురు వ్యక్తులను వారి పార్టీలోకి తీసుకుని టీడీపి లోకి వలసలు పెరుగుతాయని చెప్పడం విడ్డూరంగా వుందన్నారు. ప్రస్తుతం టీడీపి నాయకులు చేసిన తప్పుడు ప్రచారాలని నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ సి.ఎం. హెచ్.ఓ శాస్త్రీ జోన్ - 4 కమిషనర్ పి.సింహచలం, డిఎం&హెచ్ఓ సనపల తిరుపతిరావు, ప్రాంతీయ నేత్ర వైద్యశాల పర్యవేక్షకులు డా. వివియల్ నరసిహరావు, వైసీపి నగర అద్యక్షులు వంశి కృష్ణ శ్రీనివాస్, చొక్కాకుల వెంకటరావు, నెట్టిమి ఉదయ భాస్కర్, అనిల్ , గజ్జ వెంకటరెడ్డి, బాబ్జి, రొయ్యి వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

## జోన్1లో కార్యాలయంలో ఏసీబీ దాడులు

- జోన్ 1 లో మూకుమ్మడిగా టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారు
- భూ బాధితులకు టి డి అర్ అమల్లో అవకతవకలు.
- నిర్మాణ అనుమతుల్లో అవకతవకలు
- అనధికార వ్యక్తి చేతిలో ఏసిపి వద్ద వుండాల్సిన డాంగుల్ యూజర్ ఐడీ పద్స్వర్డు
- ఉదయం 10 గంటల నుంచి రాత్రి వరకు కొనసాగించిన రికార్డుల పరిశీలన.
-సంబంధిత రికార్డుల సక్రమంగా లేకపోవడం పై అసహనం వ్యక్తం చేసిన ఏసిబి అధికారులు



మధురవాడ : అవినీతి అధికారుల భరతం పడతాం, ప్రజలకు సుపరిపాలన అందిస్తామని, అవినీతి రహిత పాలన తమ ఎజెండా అని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలో ఏసీబీ అధికారులు దూకుడు పెంచారు. అవినీతి అధికారులకు చమటలు పట్టిస్తూ దూసుకుపోతున్న అధికారులు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మున్సిపల్ శాఖ పై ఆకస్మిక దాడులు నిర్వహించారు, ఈ క్రమంలోనే జీవీఎంసీ జోన్ వన్ కార్యాలయంలో మంగళవారం ఏసీబీ డీఎస్పీ రంగరాజు ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి రికార్డులు పరిశీలించారు. గత 6 నెలలుగా నిర్మాణాలకు సంబంధించి ఎటువంటి రికార్డులు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు అనంతరం పలు కీలక పత్రాలు స్వాధీనపరుచుకున్నారు, ఈ సందర్భంగా డిఎస్పీ రంగరాజు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో భవనాలు పరిశీలించి నిర్మాణాలు సక్రమముగా ఉన్నాయా లేదా అనేది పరిశీలించనున్నామన్నారు, అక్రమ నిర్మాణాలు గుర్తించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి అన్నారు, జోన్ 1 టౌన్ ప్లానింగ్ సిబ్బంది పై అనేక పిర్యాదులు అందడంతో ఈ ఆకస్మిక దాడులు నిర్వహించామన్నారు, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ నిర్మాణదారుల నుండి దండిగా దండుకొంటునట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. జోన్ 1 ప్రాంతంలోని 6 వార్డుల్లో ఎదేచ్చగా అక్రమానిర్మాణాలు జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతి ముసుగులో చూసి చూడనట్టు వ్యహరిస్తున్నారని తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ అధికారులు సిఐలు రమేష్, గోలగాని అప్పారావు, సిబ్బంది తదితరులు పాల్గొని టౌన్ ప్లానింగ్ కు సంబందించిన అధికారులను ప్రశ్నించారు.

## ఉత్తర వైకాపాలో భారీ చేరికలు



కంచరపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 34, 37, 38 వార్డుల్లో వైకాపా నాయకులు నీలి రవి, కర్రి కృష్ణరాజు ఆధ్వర్యంలో ఆయా వార్డుల నుండి తెలుగుదేశం, జనసేన పార్టీల కార్యకర్తలు రమేష్, జాగరపు అప్పారావు, రాజేష్, నరేష్, సంతోష్, కుమార్, స్వామి, యం.శ్రీను, సత్యనారాయణతో పాటు మొత్తం 200 మంది విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు మరియు రాష్ట్ర మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్, చొక్కాకుల వెంకటరావు సమక్షంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.



ధర్మశాలలో ఆర్మీ బేస్ క్యాంపును సందర్శించిన విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి. వార్ మెమోరియల్ వద్ద స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీ

## విండీస్‌పై భారత్ గెలుపు



బిస్బేన్: విమెన్స్ టి20 వరల్డ్ కప్‌లో భాగంగా మంగళవారం వెస్టిండీస్‌తో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 2 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేసింది. షఫాలి వర్మ 12, దీప్తి శర్మ 21, శిఖా పాండే 24, పూజ వస్త్రకర్ 13, హర్మన్‌ప్రీత్ కౌర్? 11 పరుగులు సాధించారు. జెమీమా రోడ్రిగ్స్ పరుగులేమి చేయకుండానే వెనుదిరిగింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 7 వికెట్లు 105 పరుగులు చేసింది. భారత బౌలర్లలో పూనమ్ యాదవ్ 3 వికెట్లు పడగొట్టింది. శిఖా పాండే, దీప్తి శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్ తలో వికెట్ దక్కించుకున్నారు.

## పరువు నష్టం దావా వేస్తాం..

ఆ పత్రిక రాస్తున్నవి పచ్చి అబద్దాలు :

విశాఖ ఎంపీ, వైఎస్సార్‌సీపీ నేత ఎంవీవీ సత్యనారాయణ



తాడేపల్లి : అధికార పార్టీ నేతలను టార్గెట్‌గా చేసుకుని పత్రిక తప్పుడు వార్తలను ప్రచురిస్తోందని విశాఖపట్నం ఎంపీ, వైఎస్సార్‌సీపీ నేత ఎంవీవీ సత్యనారాయణ విమర్శించారు. అధికార పార్టీ నేతలపై పచ్చి అబద్దాలు రాస్తూ ఆ పత్రిక విలువలను కాలరాస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రముఖ పత్రిక తనపై రాసినవి పచ్చి అబద్దాలని, ఆ కథనాలపై ఆధారాలు ఉంటే వెంటనే బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశ్రమం భూములు వదిలేయాలని తాను ఇతరులను బెదిరిస్తూ లేఖలు రాసినట్లు తప్పుడు వార్తలు రాస్తున్నారని మండిపడ్డారు. తాను రాసిన లేఖలు ఉంటే పత్రికా యాజమాన్యం బయటపెట్టాలని సవాలు విసిరారు. తనపై నిందలు వేయడానికి కొందరు కుట్ర పన్నుతున్నారని అనుమానం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. అక్రమంగా తాను అపార్టుమెంట్లు కట్టినట్టు వార్తలు రాస్తున్నారు. ఆశ్రమం భూములో ఏమైనా నిర్మాణాలు చేపట్టినట్లు ఉంటే ఆధారాలు చూపించాలి.. వైఎస్సార్‌సీపీకి చెందిన ఎంపీ అనే కారణంతో నాపై తప్పుడు వార్తలు రాస్తున్నారు. ఎవరైనా తప్పు చేస్తే పోలీసులుకు ఫిర్యాదు చేసుకోవచ్చు. తప్పై తప్పుడు వార్తలు రాసిన పత్రికపై పరువు నష్టం దావా వేస్తాం. ఆశ్రమంకు ఎవరైతే భూములు ఇచ్చారో వారే ఆశ్రమ నిర్వాహకులు మీద కేస్ వేశారని అంటున్నారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మీద వచ్చిన రెండువేల కోట్ల అవినీతి నుంచి ప్రజల దృష్టి మరల్చడం కోసం ఇలాంటి వార్తలు రాస్తున్నారు. పూర్ణానంద సరస్వతి స్వామి ఎవరో నాకు తెలియదు. ఆయనను నేను ఎప్పుడు చూడలేదు. పూర్ణనంద సరస్వతిని నేను బెదిరించినట్లు ఆరోపణలు ఉంటే బయటపెట్టాలి అని పేర్కొన్నారు.

## ఉత్సాహంగా గీతం అంతర్ కళాశాలల క్రీడలు



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న 11వ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు రెండవ రోజు మంగళవారం ఉత్సాహంగా సాగాయి. విశ్వవిద్యాలయంలోని క్రీడా మైదానంలో గీతం స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలలో రెండవ రోజు మహిళలకు, పురషలకు వాలీబాల్, బాస్కెట్ బాల్, త్రోబాల్ పోటీలతో పాటు జావిలిన్ త్రో, పరుగు పోటీలను నిర్వహించినట్లు స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు తెలిపారు.

**పోటీలలో విజేతలు:**

మహిళల వాలీబాల్ పోటీలలో గీతం విశాఖ జట్టు బెంగుళూరు జట్టుపై 2-0 స్కోర్‌తో విజయం సాధించగా మహిళల త్రో బాల్ పోటీలో బెంగుళూరు జట్టు గీతం విశాఖ జట్టు పై 2-0 స్కోరుతో విజయం సాధించింది. అథ్లెటిక్స్ పోటీలలో మహిళల జావలిన్ త్రో పోటీలో విశాఖ క్రీడాకారిణీలు పి.రమ్యశ్రీ, జి.శ్రావిని, వి.అపర్ణ వరస స్థానాలలో నిలిచారు.పురుషల జావిలిన్‌త్రో పాటీలలో సహితం గీతం విశాఖ క్రీడాకారులు కె.హెచ్‌వి.సాయిగణేష్, వి.కేశవరావు, బి.అమర్‌శ్రీకర్ వరస స్థానాలలో నిలిచారు.

డిస్కస్‌త్రో పోటీల మహిళా విభాగంలో విశాఖకు చెందిన ఆర్.మానస, సంజన జగదీష్, వి.ప్రశాంతి వరస స్థానంలో నిలిచారు. పురషల విభాగంలో హైదరాబాద్‌కు చెందిన ఎమ్.శివరామ్ ఛౌదరి ప్రధమ స్థానంలో నిలవగా విశాఖ క్రీడాకారులు ఎల్.యశ్వంత్, ఎల్.లక్ష్మణ్ వరసగా తర్వాత స్థానంలో నిలిచారు. 400 మీటర్ల పరుగు పోటీలో బెంగుళూరు విద్యార్థి మోహన్ మంజునాద్ ప్రధమ స్థానంలో నిలవగా విశాఖకు చెందిన విద్యార్ధులు యస్‌రాజ్ పంజి, అమర్ శ్రీకార్ వరస స్థానంలో నిలిచారు. 800 మీటర్లు ,1500 మీటర్ల పరుగు పోటీలలో విశాఖ విద్యార్థి యష్ రాజ్ పంజి ప్రథమ స్థానంలో నిలిచారు. పురుషుల లాంగ్‌జంప్, ట్రిపుల్ జంప్, 100 మీటర్ల, 200 మీటర్ల పరుగు పోటీలలో బెంగుళూరు విద్యార్థి మోహన్ మంజునాద్ ప్రధమ స్థానంలో నిలిచారు. మహిళల విభాగంలో 100 మీటర్ల పరుగు, 200 మీటర్ల పరుగు పోటీలలో విశాఖకు చెందిన జి.రిషిత ప్రధమ స్థానంలో నిలిచారు.400 మీటర్ల పరుగు పోటీలో బెంగుళూర్‌కు చెందిన డి.యశోద, కె.ప్రియాంక్, ఎస్.లిఖిత వరస స్థానాలలో నిలిచారు. పోటీలలో పాల్గొన్న క్రీడాకారులందరు అంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలోని గీతం క్యాంపస్‌లలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్ధులు కావడం విశేషం.

## 3వ విడత కంటి వెలుగు ప్రారంభించిన మంత్రి



శ్రీకాకుళం : మూడవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ప్రజలకు పాలనను చేరువ చేయుటకు వాలంటీరు వ్యవస్థ, గ్రామ సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని చెప్పారు. పేదలకు సహాయం చేసే దిశగా ప్రతి అడుగు పడుతుందని అన్నారు. రైతు భరోసా కార్యక్రమం, మత్స్యకార భరోసా, నేతన్న నేస్తం, అమ్మ ఒడి, వాహన మిత్ర వంటి కార్యక్రమాలు చేపట్టి ఆపన్న హస్తం అందిస్తున్నారని అన్నారు. రాజశేఖర రెడ్డి స్ఫూర్తితో చక్కని పాలనను జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని చెప్పారు. కంటి వెలుగు కార్యక్రమం క్రింద పాఠశాల విద్యార్ధులకు నేత్ర పరీక్షలు నిర్వహించి కళ్ళద్దాలు అవసరమైన వారికి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. చికిత్స అవసరమైన వారికి వేసవి సెలవుల్లో చేయు టకు ఏర్పాట్లు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎంతో మంది పేదవారు వైద్యుని వద్దకు వెళ్ళలేక కంటి చూపును కోల్పోవడం జరుగుతుందని, దీనిని తెలుసుకున్న ముఖ్య మంత్రి వారికి కూడా నేత్ర పరీక్షలు చేసి అవసరమై మేరకు అద్దాలను, చికిత్సలను అందించాలని సంకల్పించారని చెప్పారు. నాడు నేడు కార్యక్రమంలో పాఠశాల భవనాలకు మరమ్మతులు చేయించడం, అవసరమగు మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు.

నాడు నేడు కార్యక్రమాన్ని ఆసుపత్రుల అభివృద్ధికి కూడా తీసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు మత్తుపానీయాలు, మాదక ద్రవ్యాలు, గుట్కా,పాన్ ల వంటి హానికర పదార్థాల నిరోధంపై నిర్వహించిన ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు.

## జూలై 31 వరకు 3వ దశ కంటి వెలుగు కార్యక్రమం



కాకినాడ : వై.యస్.ఆర్. కంటి వెలుగు 3వ విడత అవ్వా-తాతలకు కంటి వెలుగు లో భాగంగా అవసరమైన చికిత్సలు అందించడం జరుగుతుందని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖామాత్యులు కురసాల కన్నబాబు అన్నారు. సోమవారం మంత్రి కాకినాడ రూరల్ మండలం పండూరు గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద వైయస్ఆర్ కంటి వెలుగు 3వ విడత అవ్వాతాతలకు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంర్భంగా మంత్రి మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వృధ్ధులకు అవసరమైన కంటి అద్దాలు, చికిత్సలు, మందులు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామ సచివాలయం వద్ద దశల వారీగా ఈ చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 18వ తేదీ నుండి జూలై 31 వరకు 3వ దశ కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

అవసరమైన వారికి క్యాటరాక్టు శస్త్ర చికిత్సలు కూడా ఉచితంగా నిర్వహిస్తారన్నారు. 3వ విడత అవ్వా-తాత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఫిబ్రవరి 18వ తేదీన కర్నూలు జిల్లాలో ముఖ్యమంత్రి ప్రారంభించడం జరుగుతుందని మంత్రి కురసాల కన్నబాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కురసాల సత్యన్నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com